ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 22, ఆగష్టు 2022 | 16 పేజీలు

## సీనియర్ సిటిజన్స్ హక్కులకు ప్రత్యేక చట్టాలు

న్యాయ చైతన్య సదస్సులో జడ్జీ ధీరజ్‌కుమార్



16లో...

# అంతా.. సీలింగే

## గుట్టను కూడా వదలని కబ్జాదారులు

- పేదల భూమిపై పెద్దల కన్ను
- ప్రభుత్వ సర్వే నంబర్లలో దర్జాగా కబ్జా
- రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు.?
- ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికుల డిమాండ్
- 25 ఎకరాలు కబ్జా..
- పక్కనే గుట్టను కూడా ఆక్రమించేందుకు యత్నం
- జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రజల వేడుకోలు

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త : అసలే వారు నిరుపేదలు.. సాగులో ఉన్న భూమికి సంబంధించిన పత్రాలు... లెక్కలు... వాటికి సంబంధించిన వివరాలు కూడా వారికి తెలియదు. చట్టాల గురించి అసలే తెలియదు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది పెద్దలు అడ్డదారిలో వారి భూమిని ఆక్రమించుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలో ఈ తతంగం అంతా జరుగుతోంది.



2లో..



2లో..

## మండలం వదలడు...
# దూరం వెళ్లడు

- ఆ అధికారికి నచ్చని పదం బదిలీ...
- దశాబ్దకాలంగా తిష్టవేసిన వైనం
- ఆయన ఉత్తమ అధికారి కాదు.. ఉత్తుత్తేనటా...
- డిప్యూటేషన్ల పేరిట మండలాన్ని వీడని లౌక్యం
- జిల్లా అధికారుల అండదండలతో మండలాన్నే ఏలుతున్న దౌర్భాగ్యం
- విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో నెట్టేస్తోన్న నిర్లక్ష్యం

చంద్రుగొండ, ప్రభాతవార్త : ఆ అధికారికి నచ్చని పదం బదిలీ. ఎన్నిసార్లు బదిలీలు జరిగినా కూడా తన పైరవీలతో తిరిగి అక్కడే చేరుకోవడం ఆయనకేమీ కొత్తేమీ కాదు. ఆయన ఉత్తమ అధికారి కాదు. ఉత్తుత్తి అధికారేనని స్థానిక ప్రజలే చెప్పడం గమనార్హం. ఒక వేళ తనకు బదిలీ జరిగిందంటే చాలు డిప్యూటేషన్ అనే అస్త్రాన్ని ప్రయోగించి పక్షులు, జంతువులు సాయంత్రం కాగానే ఎలాగైతే తమ గూటికి చేరుతాయో అలా మండలానికి చేరుకోవడంలో సిద్ధహస్తుడని చెప్పాలి. జిల్లా అదికారి అండదండలు పుష్కలంగా ఉండబట్టే కదా మండలాన్నే ఏలే స్థాయికి ఎదిగాడని ఆరోపణలు. అధికారులు, ఉద్యోగుల బదిలీల సందర్భంగా అనేక అంశాలను ప్రామాణికంగా తీసుకుంటారు. అర్హతలు, నిబంధనల మేరకు ఉన్నతాధికారులు వారికి కొత్త స్థానాలను కేటాయిస్తుంటారు. కానీ ఈ మండలంలో మాత్రం ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా చెలామణి అవుతోన్నారంటే ఆయన పలుకుబడి ఏ పాటిదో అర్థమవుతోంది.

# అప్పుల వల



మైక్రో ఫైనాన్స్ సంస్థలు రూపం మార్చుకున్నాయి.. మైక్రో మాదిరిగానే చిన్న చిన్న యాప్‌ల రూపంలో అడుగుపెట్టాయి. గూగుల్ ప్లేస్టోర్‌లో పుట్టగొడుగుల్లా యాప్‌లను విడుదల చేశాయి. ఆర్థిక అవసరాలతో యాప్‌లను తెరిచి అన్ని వివరాలను ఇచ్చేస్తూ జనాలు డబ్బులు తీసుకుంటున్నారు. తీరా చెల్లింపుల సమయంలో బాధితులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభాతవార్త, ఖమ్మం

- మితిమీరుతున్న లోన్ యాప్‌ల ఆగడాలు
- ఆర్థిక అవసరాలే లక్ష్యంగా రుణాలు
- లింకుల ద్వారా వ్యక్తిగత డేటా సేకరణ
- యువతపై తీవ్రమైన ప్రభావం
- అవమానాలు భరించలేక ఆత్మహత్యలు!

2లో..

# అంతా 'సీలింగే'...

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పడటంతో భూములకు రెక్కలొచ్చాయి. జిల్లా కేంద్రంతో పాటు జిల్లా పరిధిలోని భూముల ధరలు కూడా అలానే పెరిగాయి. దీంతో అక్రమార్కుల కన్ను ఖాళీ స్థలాలపై పడింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతో వారు తమ కంట్లో పడిన భూమిని రాత్రికి రాత్రే కబ్జా చేసుకొని కేవలం 24 గంటల్లో ఆ భూమికి సంబంధించి అన్ని రకాల అర్హత పత్రాలు తయారు చేయించుకొని ఈ దందాలకు పాల్పడుతున్నారు. ఖాళీ స్థలాలతోనే కాకుండా ఇప్పుడు అక్రమార్కుల కన్ను ఏకంగా పంట భూములపై కూడా పడింది. లీగల్‌గా వెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని భావించిన వారు మరీ తెలివిగా రెవెన్యూ అధికారులను తమ గుప్పిట్లో ఉంచుకొని ఆ భూములకు పట్టాలు చేయించుకుంటున్నారు. అసలు ఇంత దారుణం జరుగుతున్న ఉన్నతాధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని, తామేదైనా అడిగితే వారు రూల్స్ అంటూ అన్ని పత్రాలు తమవేనని, తమ తాత ముత్తాతల కాలంలో ఈ భూమి ఉండవని పత్రాలు చూపిస్తూ అమాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది.

దేశంలో సాగులో ఉన్న భూమి అంతా కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటాన్ని గమనించిన గత ప్రభుత్వాలు భూ గరిష్ట పరిమితి చట్టాన్ని అమలులోకి తెచ్చాయి. దీంతో జూలూరుపాడు మండలం గుండెపుడి పంచాయతీ పరిధిలో భూ స్వాముల ఆధీనంలో పరిమితికి మించి ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. నిబంధనల ప్రకారం భూస్వాముల నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాలను భూమి లేని అర్హులైన ఎస్సీ,ఎస్టీలు, ఇతర వర్గాల్లోని పేదలకు పంచాల్సి ఉంటుంది. లేదంటే సామాజిక ప్రయోజనాల కోసం ప్రభుత్వం వినియోగించాలి. ఇదే పద్ధతిలో గుండెపుడిలో భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు పంచింది. కాగా ఇదే గ్రామంలోసర్వే నంబర్ 117లో ఉన్న భూమిలో కొంత భాగం పేదలకు పంచగా, ఇంకా 25 ఎకరాలకు పైగా స్థలం అనేక ఏళ్ల పాటు ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఇందులో ఒక చిన్న గుట్టతో కూడిన ఎత్తైన ప్రాంతం ఉండటంతో ఈ స్థలం గురించి చాన్నాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. ఇదే అదునుగా భావించిన వారు సీలింగ్ భూములని తెలుసుకొని గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారికి ముడుపులు ముట్టజెప్పి ఆ భూమిని తమ ఆధీనంలోకి తీసుకొచ్చారు. ఈ తతంగం తెలిసిన స్థానికులు గొడవలు చేయడంతో అధికారులు దాన్ని రద్దు చేశామని చెప్పారు. కానీ ఆన్‌లైన్‌లో మాత్రం ప్రస్తుతం ఎవరైతే కబ్జా చేశారో వారి పేర్లు ఉన్నాయని పలువురు చెప్తున్నారు.

**– గుట్టను కూడా వదలని కబ్జాదారులు**

జూలూరుపాడు మండలంలోని గుండెపుడి రెవెన్యూ పరిధిలో 117, 26, 38 సర్వే నంబర్లలో ప్రభుత్వ సీలింగ్ భూములు ఉన్నాయి. 38 సర్వే నంబర్లలో అంతకుముందు 40 ఎకరాలు స్వాహా చేశారు. మొత్తం నలుగురు వ్యక్తులు కలిసి ఈ కబ్జాలకు పాల్పడుతున్నారు. వీరికి అండగా సదరు స్థానిక ప్రజా ప్రతినిధి ఉండటంతో ఇక తమకు ఎలాంటి అడ్డు లేదంటూ దూసుకెళ్తున్నారు. గతంలో ఈ విషయం తెలిసిన స్థానికులు అందరూ గొడవలు చేయడంతో కబ్జాదారులు వెనక్కి తిరిగారు. రెండేళ్ల క్రితం ఈ స్థల వివాదంపై స్థానికులు గొడవలు చేశారు. అప్పటి తహసీల్దార్ మాత్రం భారీగానే ముడుపులు తీసుకొని కబ్జాదారులకు వత్తాసు పలికి కబ్జాదారుల పేరున పట్టా చేయించేందుకు తీవ్ర ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ స్థలాలకే పట్టాలు ఇప్పించారు. ఇదంతా ప్రభుత్వ సీలింగ్ భూములే. ఇక సర్వే నంబర్ 117లో ఉన్న 25 ఎకరాలకు పట్టా తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆ భూమికి పక్కనే ఒక గుట్ట ఉంది. దాన్ని కూడా చదును చేసి ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. భూమి పక్కనే ఉన్న గుట్టను చదును చేశారు. అలా 14 ఎకరాలు చదును చేసుకొని దాన్ని కూడా పట్టా చేయించుకోవాలని చూశారు. రద్దు చేశామని చెప్తున్నా పహాణీలో మాత్రం వారు చూపిస్తున్నారు. గతంలో చేసిన తహసీల్దార్ కాసులకు కక్కుర్తి పడి పట్టాలు చేశారు. సాదాబైనామాలో అవకతవకలు చేసి ఆ భూమిని తమ పేరును ఎక్కించుకున్నట్లు ఆరోపిస్తున్నారు.

**– రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు.?**

ప్రభుత్వ ఉద్యోగం వచ్చిదంటే చాలు తమ పంట పండినట్లే అని కొందరు భావిస్తారు. వారిలో రెవెన్యూశాఖలో అలా కాసులకు కక్కుర్తి పడే వారు చాలా మందే ఉన్నారని చెప్పక తప్పదు. ఎందుకంటే అక్రమ సంపాదను ఆశపడిన గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారి సీలింగ్ భూములకు కూడా పట్టా చేయించారంటే అర్థం చేసుకోవాలి. సదరు అధికారి లక్షల్లో ముడుపులు తీసుకున్నట్లు తెలుస్తోంది. చర్యలకు అధికారుల అలసత్వంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కళ్లముందే ఎకరాల కొద్దీ భూములు కబ్జాలకు గురవుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరును ప్రజలు ఎండగడుతున్నారు. సీలింగ్ భూములను కబ్జా పాలు కాకుండా అడ్డుకోవాల్సి న అధికారులు బాధ్యత మర్చి పట్టాలు మంజూరు చేయడంపై పలు పార్టీల నాయకులు, గిరిజనులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గతంలో సర్వే నంబర్ 38లో ఉన్న 40 ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం అధికారుల అండదండలతో పట్టాలు పొందడంతో జూలూరుపాడులోని పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, గిరిజనులు ధర్నాలు, రాస్తారోకోలో చేయడంతో అధికారులు చేసేదేమీ లేక పట్టాలు రద్దు చేస్తామని చెప్పారు. కానీ రద్దు చేయలేదు. దీంతో ఇప్పటికీ వారి ఖాతాల్లో రైతు బంధు పడుతూనే ఉంది. ఈ ఘటన మరువక ముందే ఇలా మరో కబ్జాతో తెరపైకి వచ్చారు దొరవారు. అయినా తమకేమీ కాదన్నట్లు దర్జాగా కబ్జాలు చేసుకుంటున్న వారికి రాజకీయ అంగబలం ఉందని, అందుకనే అధికారులు కూడా చర్యలు తీసుకునేందుకు సంకోచిస్తున్నట్లు తెలుస్తోంది.

**– కబ్జా భూములకు రైతుబందు.?**

మీడియా ముసుగులో కబ్జా చేసిన సీలింగ్ భూములకు గతంలో పనిచేసిన జూలూరుపాడు రెవెన్యూ అధికారి పట్టాలు చేశారు. సర్వే నంబర్ 117లో 25 ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారు. అక్రమ పద్దతిలో భూమిని సొంతం చేసుకునేందుకు సదరు వ్యక్తులు పావులు కదిపారు. వారి అత్యాశ ఫలితంగా పేదలకు దక్కాల్సి న భూములు పక్కదారి పట్టాయి. స్థానికంగా పలుకుబడి కలిగిన బడా బాబులు భూరికార్డుల ప్రక్షాళన సమయంలో అడ్డదారిలో 25 ఎకరాల స్థలాన్ని తమ సొంతం చేసుకున్నారు. రెండేళ్ల తర్వాత తమ ప్రణాళిక అమలులోకి తెచ్చారు. సర్వేనంబర్ 38లో ఉన్న 40 ఎకరాల భూమిని కబ్జాదారుల పేరున రెండేళ్ల క్రితం అధికారులు పట్టాలు చేశారు. ఇది తెలుసుకున్న స్థానికులు గొడవలు చేయడంతో దాన్ని రద్దు చేశామని ఉత్తుత్తునే చెప్పారు. కానీ ఆన్‌లైన్‌లో మాత్రం కబ్జా చేసిన వారి పేర్లు కనపడుతున్నాయి. దీంతో ప్రభుత్వం అందిస్తున్న రైతుబందు సాయం కూడా సదరు కబ్జాదారుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ భూమిని నలుగురు పలహారంలా పంచుకున్నారు. అధికారులు పూర్తి విచారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# మండలం వదలడు... దూరం వెళ్లడు...

**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో దశాబ్ద కాలంగా విధులు నిర్వహిస్తోన్న విద్యాశాఖ అధికారిపై మండలంలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో మొత్తం 38 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 3600 మంది విద్యార్థులు, 180 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో దాదాపు అధిక శాతం గిరిజన ఉపాధ్యాయులు ఉన్నారు. ఉమ్మడి మండలంలో ఉన్న సమయంలో మద్దుకూరు పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఇప్పటి మండల విద్యాశాఖాధికారి 2012–13 నుంచి చంద్రుగొండ ఎంఈవోగా విధులు చేపడుతున్నాడు. ఆయన అప్పటి నుంచి కొంతకాలం విధులు నిర్వహించి బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లారు. ఆ పైరవీకారుడైన అధికారి స్థానంలో పోకలగూడెం జెడ్పీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎం జుంకీలాల్ అనే ఉపాధ్యాయుడు ఎంఈవోగా విధులు చేపట్టారు. పట్టుమని పది నెలలు కూడా గడవకముందే ఎక్కడ చక్రం తిప్పాడో... ఏ పైరవీ చేశాడో తెలియదు కానీ మళ్లీ తనకు డిప్యుటేషన్ అంటూ.. ఎంఈవో జుంకీలాల్‌ను డుమ్కి (బురిడి) కొట్టించి చర్ల మండలానికి బదిలీ చేయించి మళ్లీ చంద్రుగొండ ఎంఈవోగా చేరి ఫేవరేట్ మండలంలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అనంతరం మరోసారి 2018–19లో దమ్మపేట మండలం ముష్టిబండ హైస్కూల్‌లో హెచ్‌ఎంగా బదిలీ అయ్యాడు. అక్కడ బాధ్యతలు చేపట్టి మళ్లీ డిప్యుటేషన్ అంటూ అప్పటి నుంచి ఇదే మండలంలో ఎంఈవోగా విధులు నిర్వహిస్తోన్నాడు. ఇలా ఆయన దశాబ్ద కాలంగా మండలంలో ఒకేచోట తిష్ట వేసి విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగా విమర్శలు చేయడం గమనార్హం.

**– వసూళ్లకు పాల్పడుతూ... అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు...**

మండలంలో కొందరు పంతుళ్లు బడి ఎగ్గొట్టి రాజకీయం, పంచాయతీలు, వ్యవసాయం చేస్తూ తిరిగి బడికి హాజరవుతున్నారు. అలాంటి పంతుళ్ల నుంచి నెలవారీ వసూళ్లు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. ఆ పంతుళ్లకు గంట పర్మిషన్ ఇవ్వడం, మరికొందరికి అనధికారికంగా పర్మిషన్లు ఇవ్వడంతో వారు కూడా ఇంకో అడుగు ముందుకేసి అంతా మన సారే కదా చూసుకుంటారులే అనుకొని ఏకంగా స్కూళ్లకు తాళం వేసి వివిధ రాజకీయ కార్యక్రమాల్లో, విందు భోజనాల్లో, పోలీస్ స్టేషన్లలో సెటిల్‌మెంట్‌లు అంటూ స్కూల్ సమయంలో బయట తిరుగుతున్న ఉపాధ్యాయులను చూసిన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆ పంతులు స్కూల్‌కి రానీ రోజు కూడా మరుసటి రోజు లేక అదే రోజు సాయంత్రం వేళలో హాజరు వేసుకోవడం జరుగుతున్నట్లు సమాచారం. దానికి ఉదాహరణగా గత కొద్ది రోజుల క్రితం స్థానిక జెడ్పీ పాఠశాలలో చేపట్టిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో కొందరు ఉపాధ్యాయులు శిక్షణకు వచ్చినట్లు రావడం, హాజరవడం, బయటికి వెళ్లడం, మళ్లీ సాయంత్రం సమయంలో వచ్చి హాజరు వేసుకోవడం జరిగినట్లు కొందరు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిర్లక్ష్యపు ఎంఈవో నిర్వాకం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో నెట్టివేయబడుతోందని తల్లిదండ్రులు బెంగపెట్టుకున్నారు. సర్వత్రా విమర్శలు వస్తోన్న క్రమంలో వాస్తవాల కోసం ప్రభాతవార్త విలేఖరి ఆరా తీయగా... ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని పాఠశాలల్లో పంతుళ్లు 12 గంటల వరకు ఉంటూ ఏదో ఒక శుభకార్యం, లేక విందు భోజనాలంటూ ఫంక్షన్లలో ఉపాధ్యాయులతో పాటు సార్ వారు కూడా వారితో ఫంక్షన్లలో మందు విందుతో మునిగి తేలియాడుతున్నట్లు తెలిసింది. సార్ కూడా మంచి కళాకారుడేనని, గతంలో ఇదే మండలంలో ఓ ఘన కార్యం చేసి ఏకంగా లక్షల్లోనే జరిమానా కట్టినట్లు అప్పట్లో చర్చనీయాంశమైన విషయం అందరికీ తెలిసిందే. ఏది ఏమైనా మండలాన్ని ఈడకపోవడం సారుకు ఏదో బలమైన కారణమే ఉండవచ్చునని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడిన సారుకు ఖర్చుల కోసం బడికి సరిగా హాజరుకాని ఉపాధ్యాయులు నెలవారీ మామూలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో కొందరు ఉపాధ్యాయుల నుంచి విలేఖరుల పేర్లు చెప్పి లక్ష రూపాయలు వరకు వసూలు చేసినట్లు కొంతమంది ఉపాధ్యాయులే చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఇలాంటి సారును ఉత్తమ సారంటూ... ఉత్తమ అవార్డుతో విద్యాశాఖకే మాయని మచ్చగా మిగిలి పోతుందని పలువురు విద్యావేత్తలు ఘాటుగానే విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా పవిత్రమైన విద్యాశాఖలో చెలామణి అవుతున్న ఇలాంటి పైరవీకారులకు స్థానం లేకుండా చేస్తేనే బాగుంటుందని, అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు వెలుగొందుతుందని తల్లిదండ్రులు జిల్లా అధికారులను ముక్త కంఠంతో వేడుకుంటున్నారు.

# అప్పుల వల

**ఫొటోల మార్ఫింగ్‌తో వేధింపులు**

రుణాలు తీసుకుని ఈఎంఐలు చెల్లించని వారితో పాటు చెల్లించని వారిని సైతం అదనపు వడ్డీ కోసం వేధిస్తున్నారు. తక్కువ మొత్తంలోనే అప్పులను ఇస్తూ ఎక్కువ మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. తీసుకున్న రుణం స్వల్పమే అయినా వడ్డీలు మాత్రం తలనొప్పి పెట్టిస్తున్నాయి. ఈఎంఐల చెల్లింపుల్లో ట్రాక్ తప్పగానే రుణం తీసుకున్న వారి ఫోటోలనూ ఆ కుటుంబంలోని మహిళల ఫోటోలనూ అత్యంత దారుణంగా మార్ఫింగ్ చేస్తున్నారు. వాటిని బంధువులు, మిత్రుల ఫోన్ నంబర్లకు వాట్సాప్‌లో షేర్ చేస్తున్నారు. ఈ అవమానాలు భరించలేక బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలున్నాయి.

**యువతపై ప్రభావం**

యువత యూట్యూబ్‌లోని వీడియోలకు ఆకర్షితులవుతున్నారు. ఇళ్లలో తల్లిదండ్రులకు తెలియకుండా ఈ యాప్‌ల ద్వారా రుణాలను పొందుతున్నారు. కరోనా సమయం నుంచి ప్రారంభమైన ఈ యాప్‌ల గోల ఇప్పుడు పెరిగిపోయింది. అందరి చేతుల్లోనూ అండ్రాయిడ్ ఫోన్లు ఉండడంతో వీడియోలు చూడగానే క్షణాల్లో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విధ్యార్థులు ఈ విధంగా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని అప్పులు తీసుకుంటున్నారు. వాటికి చెల్లించాల్సి న ఈఎంఐల కోసం మరోచోట చేతులు చాచాల్సి న పరిస్థితి వస్తోంది. ఫలితంగా రెండు చోట్ల అప్పులు తీరకపోగా రుణ భారం మరింతగా పెరుగుతోంది. వారం రోజులు, 15 రోజులు, నెల రోజులకు ఈఎంఐలు చెల్లించేలా పరిమితి పెడుతున్నారు.

**ఉత్తరాదిలో యాప్‌ల రూపకల్పన**

రుణ యాప్‌ల రూపకల్పన మొత్తం ఉత్తరాదిలో జరుగుతోంది. వాటికి సంబంధించిన సర్వర్లు మాత్రం విదేశాల్లో ఉంటున్నాయి. యాప్‌ల్లో వివరాలు నమోదు చేస్తే చాలా సులభంగా రుణాలు మంజూరు చేస్తామని వస్తున్న ప్రకటనలన్నీ ఉత్తరాది ప్రాంతాల నుంచే ఎక్కువ వస్తున్నాయి. కొన్ని యాప్‌ల సంస్థలు మాత్రం దక్షిణాదిలోని బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్నాయి. ఈ యాప్‌లు పనిచేయడానికి ఆధారమైన సర్వర్లను మాత్రం విదేశాల్లో నిర్వాహకులు అమర్చుకుంటున్నారు. యాప్‌లో ఉన్న డేటాను పోలీసులకు ఇవ్వకుండా ఉండేందుకు నిర్వాహకులు ఈ విధంగా విదేశాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. బాధితులు ఎవరైనా పోలీసులను ఆశ్రయిస్తే మాత్రం కొద్ది రోజుల పాటు మౌనంగా ఉంటున్నారు. ఆ తర్వాత మళ్లీ కథ మామూలుగా నడిపిస్తున్నారు.

**యాప్‌ల ఊబిలోకి దిగొద్దు**

రుణ యాప్‌లు పెద్ద మాయాజాలంగా మారింది. ఈ ఊబిలో అడుగుపెట్టకపోవడమే మంచిదంటూ పోలీసులు చెబుతున్నారు. ఒక్క యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సంప్రదింపులు మొదలుపెడితే మన డేటా మొత్తం మిగిలిన యాప్‌లకు వెళ్తోంది. తక్కువ మొత్తంలో అప్పుల కోసం యాప్‌ల వలలో పడొద్దు..చాలా మంది ఎలాంటి హామీ లేదని భావిస్తున్నారు. ఫోటోలు , బంధువులు, మిత్రుల ఫోన్ నెంబర్లే యాప్‌ల నిర్వాహకులు హామీగా భావిస్తారు. యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుని బాధితులుగా మారిన వారు చివరికి పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా ఫలితముండటం లేదు.. బాధితులకు అవగాహన కల్పించడం తప్ప..




## కోళ్ల వ్యాను, కారు ఢీ

**-కారులో ప్రయాణీస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



మండల పరధిలోని గంగోలు గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి గంగోలు గ్రామం వద్ద కోళ్లతో వెళ్తున్న వ్యాను కారును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి హైదరాబాదు నుండి కారుపై దుమ్ముగూడెం వస్తున్న వాహనాన్ని గంగోలు గ్రామం వద్ద చర్ల నుండి భద్రాచలం వైపు వస్తున్న కోళ్ల వ్యాను ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మజ్జూరి స్రవంతి అనే మహిళకు రెండు కాళ్లు విరాగాయి ప్రమాదం జరిగిన వెంటనే సాథనికు దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదం జరగడం వల్ల భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపై వాహన రాకపోకలు నిలిచిపోవడంతో దుమ్ముగూడెం పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శివ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస పూజలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



శ్రావణమాసం సందర్భంగా భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్డులో వేంచేసి ఉన్న శివ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి ఆలయనికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెలించుకున్నారు. ఆలయ అధ్యక్షులు హరిచంద్ర నాయక్, ఆలయ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, కోసాధికారి పసుపులేసి రామకృష్ణ, ఇతర కమిటీ సభ్యులు సహకారంతో శ్రావణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## విద్యుదాఘాతానికి ఆవు మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



మండల పరిధిలోని బుర్ర వేముల గ్రామంలో విద్యుదాఘాతానికి ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బుర్ర వేముల గ్రామానికి చెందిన తాళ్లూరి సత్యనారాయణ అనే రైతుకు చెందిన ఆవు సమీప ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు ప్రక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వైర్లకు తగిలింది దీంతో విద్యుత్ షాక్కు గురై ఆవు మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు 70 వేల రూపాయలు విలువ చేస్తుందని రైతు సత్యనారాయణ తెలిపాడు. విషయము తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తును నిలుపుదల చేసి ఆవును బయటకు తీశారు.

# ఆదర్శ నేతకు అశ్రు నివాళి

**-సివికే రావుకి కన్నీటి వీడ్కోలు**

**-ఆయన సేవలను కొనియాడిన పలువురు నేతలు**

చర్ల ప్రభాతవార్త :



ప్రముఖ రంగస్థల కళాకారులు నాటక పరిషత్తు నిర్వాహకులు నంది అవార్డు గ్రాహిత సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల చెర్వు వెంకట కోటేశ్వరరావు(సివికే రావు) (93) ఆదివారం చర్ల మండల కేంద్రంలోని రైప్ పేటలో గల తన స్వగృహంలో మృతిచెందారు. గత కొంత కాలంగా ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంటికే పరిమితం అయ్యారు. చిన్నతనం నుండి నాటకాలంటే మక్కువగా ఉండేవారు. ఎన్నో నాటకాలలో నటించారు. కవిగా రచయితగా నిర్మాతగా దర్శకత్వం బాధ్యతలు స్వీకరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రంతాలలో నాటకాలు వేసి విమర్శకులచే ప్రశంసలు పొందారు. ఒక వైపు నాటకాల్లో నటిస్తూ రాజకీయ రంగంలోను చురుకైప పాత్ర పోషించారు. రాజకీయాల్లో ఉన్న రోజుల్లో అనాటి అగ్రనేతలుతో ఉన్న సాన్నిహిత్యంతో చర్ల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చర్లలో జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రాంత రైతుల వర ప్రదాయిని అయిన తాలిపేరు ప్రాజెక్ట్ నిర్మానానికి కృషి చేసారు. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టించారు. కుడి కాలువ నిర్మాణంలోను ఆయన పాత్ర ఉంది. విభేదాలకు దూరంగా ఉంటు మచ్చలేని నాయకుడిగా పార్టీ కోసం పాటుపడ్డారు. ఇటు నాటక రంగం అటు రాజ కీయాలలో ద్విపాత్రాభినయం చేసారు. చివరి స్వాశ వరకు నాటకాన్ని బ్రతికించాలనే తపనతో ఇటీవల చర్లలో నాటకాలు కళాకారడిని కోల్పోవడం ప్రాంత వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. సివికే రావు మృతి చెందడం ఎంతో బాధకలిగిందని మాజీ రాజ్యసభ సభ్యుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చిన్ననాటి మిత్రుడు కేవిపి రామచంద్ర రావు అన్నారు. సివికే తనయుడు అడ్వకేట్ సతీష్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. సిఎల్‌పి నేత బట్టివిక్రమార్క, ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య, సిపిఎం, సిపిఐ, టిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు పలువురు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళి అర్పించారు.

# మండల కేంద్రంలో 3వ రోజుకి చేరిన రిలే నిరహార దీక్ష

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 3వ రోజుకి చేరిన రిలే నిరహార దీక్షలు బూర్గంపహాడ్ మండలాన్ని పోలవరం ముంపు మండలంగా ప్రకటించి మెరుగైన ప్యాకేజ్, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సమగ్ర పరిహారం ఇవ్వాలరి కోరుతూ దీక్షలు కొనసాగుతున్నాయి. మూడవరోజు దీక్షలో 2వ వార్డ్ నుండి పాల్గొన్న ముస్లిం మహిళలు మహమ్మద్ నస్రిన్, మహమ్మద్ నజరీన్, ఎస్.కే.జహీదా, ఎస్.కె.ఫరీదా, ఎస్.కె.సతీమా, ఎస్.కే.రాబియా, ఆసియా బేగం, ఎండి జులేఖ, ఎస్.కే.ఇంతియాజ్, ఎస్.కే.ఫాతి మునిస బేగం తదితర ముస్లిం మహిళలు మరియు పురుషులు మధ్యాహ్నం ఒంటి గంటకు ఉపవాస దీక్షలో ఉండి కూడా ఎంతో నిష్టగా నమాజు చేయబం చుట్టుపక్కల ఉన్న ప్రయాణికులు, వ్యాపారస్తులు అందరిని ఆశ్చర్యారికి గురి చేసింది. వారి యొక్క నిడద్ధతకు, భక్తిశ్రద్ధలకు అందరూ జేజేలు పలుకుతున్నారు. ఈ దీక్షలో పాల్గొన్న ముస్లిం మహిళలకు బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సెనగ సాయి ప్రత్యూష, కుంజా వెంకటరమణ పూలదండలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ కె.వి.రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, సప్రాజ్ అలీ బాబా, పోలుకొండ ప్రభాకర్, భూపల్లి నరసింహారావు, లక్కోజు విష్ణువర్ధన్, రాజేశ్వర్ రెడ్డి, దుద్దుకూరి రామకృష్ణ, బబ్బు రాయుడు, కన్నా శ్రీను, కనసాని పావని, మహిషాక్షి రామసీత, పెద్ద సంఖ్యలో ముస్లీం మహిళలు దీక్షలు పాల్గొన్నారు.

# హరితహారంలో పాల్గొన్న జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో అంజనపురం, పినపాక పట్టి నగర్ గ్రామ పంచాయతీలలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు సందర్భంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై పలు రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం అనే గొప్ప చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మార్చారని అన్నారు. సీఎం కేసీఆర్ మానస పుత్రిక తెలంగాణకు హరితహారం అని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛ వాతావరణం అందించేందుకు ప్రతి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల భాగ్య సామ్యంతో పల్లెలు పచ్చగా పరిశుభ్రంగా మారాలని ప్రతి ఒక్కరు కనీసం ఆరు మొక్కలైన నాటాలని అన్నారు. గ్రామాలు పచ్చగా పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భగ్యస్యమై ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి ముందు మొక్కలు నాటినట్లయితే గ్రామం పూర్తిగా పచ్చదనంతో నిండి పోతువదని దీన్ని ప్రతి ఒక్కనూ బాధ్యతగా గుర్తించాలని కొరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ సునీల్ కుమార్, సర్పంచ్‌లు భూక్య భారతి, భూక్య పరమేశ్వరి, ఉప సర్పంచ్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ జాతర

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ వారి జాతరను ఆదివారం గ్రామస్తులు ఘనంగా4 నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామ దేవతకు ఈ జాతర నిర్యహిస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్యే అమ్మగా ముత్యాలమ్మ వారిని గ్రామస్తులంతా కొలుచుకొని తమ కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కుకుంటారు. జాతర సమయంలో అమ్మవారికి తమ మొక్కు బడులను భక్తులు చెల్లించుకుంటారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారిక ప్రత్యేక పూపలు నిర్వహించి, అమ్మవారి అఖండ దీపమును ఊరేగింపుగా బయలుదేరి గ్రామ శివారులో ఉన్న అమ్మవారి చెట్టు వద్దకు వెళ్లి మొక్కుబడులు చెల్లించారు. మేళా తాళాలు, డప్పు వాయిద్యాలు నడుమ కోలాహలంగా ఊరేంగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆ జాతరలో గ్రామ పెద్దలె మహిళలు పిల్లలు ఆడపడుచులు పాల్గొన్నారు.



# డెంగ్యూ దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో

*బోనకల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

మండల పరిధిలో ఆళ్ళపాడు గ్రామంలో ఆదివారం డెంగ్యూ ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా గ్రామంలో ముమ్మరంగా శానిటేషన్, డ్రైడే నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైరులు, కొబ్బరిబోండాలు, ప్లాస్టిక్ కవర్‌లు, పాతకుండలలో, నీటి తోట్టిలో, నీటి నిల్వలు లేకుండా చేయాలని సూచించారు. 4టీంల ద్వారా డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించారు. నీటి గుంటలలో తిమోపాస్



మందును స్ప్రే చేశారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలన చేసిన ఎంపీడీవో వేణుమాదవ్, ఎంపీవో శాస్త్రీ,పీహెచ్‌డి సూపర్‌వైజర్ దానయ్య, ఎఎన్ఎం తిరపతమ్మ, సర్పంచ్ మర్రి తిరుపతిరావులు పరిశీలన చేసి వారితో పాటు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసరా పించన్ల గుర్తింపు కార్డులు పంపిణీ

### -రానివారు ఆందోళన చెందకుండా ఆన్‌లైన్ చేసుకోవాలి

*నడికూడ,ప్రభాతవార్త:*

హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ఆసరా పెన్షన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి అద్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగష్టు 15 స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆసరా పెన్సన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.48 మందికి ఇవ్వడం జరుగుతుందని రాని వారు అదైర్యపడొద్దని ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్సన్లు పార్టీలకతీతంగా పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆసరా పెన ్షన్‌లతో వృద్దుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. 3 సంవత్సరాల క్రితమే 57 సంవత్సరాలు ఉన్న



ప్రతి ఒక్కరి పెన్సన్లు ఇస్తామని చెప్పడం జరిగింది కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక మాంద్యం ఏర్పడి ఇబ్బందులు ఏర్పడడం ఎదుర్కోవడం జరిగిందన్నారు.కొట్లాడి సాదించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలకు అతీతంగా పారద్శకంగా పెన్సన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.అర్హులందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల అబివృద్దే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పెన్సన్ రాని వారు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరు ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పీటిసి కోడెపాక సుమలత,వైస్



ఎంపిపి చందా కుమారస్వామి టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,ప్రదాన కార్యదర్శి గణపతిరెడ్డి,సొసైటి చైర్మన్ లింగమూర్తి,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎంపిఓ అఫ్జల్,గ్రామ కార్యదర్శి,కమిటి సభ్యులు, రైతుబందు,దళితబందు కమిటి సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,వ ఎహిళలు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నడికూడ మండల బీజేపి అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసరా పెన్షన్ కార్డు తీసుకోవడంతో తెలంగాణలో సంక్షేమ పథకాలు పార్టీల బేదం లేకుండా అందరికి అందుతున్నాయని టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తెలుపుతున్నారు.




## ఘనంగా గిరిజన ముత్యాలమ్మ జాతర

*మధిర, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

బంజారాలు ముత్యాలమ్మ అమ్మవారుగా కొలుచుకునే మీరామ యాడి జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని వంగవీడు కిష్టాపురం, సిరిపురం, వెంకటాపురం పట్టనంలోని బంజారా కాలనీ గిరిజనులు తమ ముత్యాలమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పాలపొంగల్లు, గుగ్గిళ్ళు, నెయ్యి వేసి నైవేధ్యంగా పెట్టి పాడిపంట, మనుషుల ఆరోగ్యం మంచిగా ఉండాలని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు, కార్బరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారా నాగేశ్వరరావుకు తప్పిన ప్రమాదం



*ఖమ్మంరూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త*

గ్రానైట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, రేణుకాగ్రానైట్స్ యజమాని పారా నాగేశ్వరరావుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఖమ్మంరూరల్ మండలం వెంకటగిరి సమీపంలో మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ఆయన ప్రయాణిస్తున్న ఓల్వో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే గుంతలోకి దూసుకెళ్లింది. కారులో ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావటంతో ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలైన నాగేశ్వరరావును ఆసుపత్రికి తరలించారు.

## మొక్కలు నాటడాన్ని పరిశీలించిన ఎంపీడీవో



*బోనకల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కలకోట గ్రామ పంచాయితీలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండల ఎంపీడీవో వేణుమాదవ్ ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్బంగా గ్రామ పంచాయితీలో పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ యంగల దయామణి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీవో, ఏపీవో కృష్ణకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, సెక్రటరీ నాగేశ్వరరావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, మెట్‌లు స్దానిక ప్రజలు పాల్గొన్నారు. కాగా ఆదివారం సహితం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం కొసమెరుపు.

## ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి!

*సంగెం, ఆగష్టు 21, ప్రభాతవార్త*

కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. కుంటపల్లి గ్రామంలో వేయి మొక్కలు రోడ్లకిరువైపులా మొక్కలు నాటగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లోని రోడ్లకిరువైపులా ప్రతి ఇంటిలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు సందర్భాలను బట్టి మొక్కలు నాటడమే కాకుండా ఎపుడైనా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళల్లో మొక్కలు నాటి స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు ప్లాంటేషన్‌లో మిగిలిన మొక్కలను గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కావటి వెంకటయ్య ఉపసర్పంచ్ జక్క దూడయ్య, ఎంపీడీఓ మల్లేశం గౌడ్, ఎంపీఓ కొమురయ్య మండలరైతు సమితి అధ్యక్షులు కందకట్ల నరహరీ, ప్రేత్యక అధికారి బొజ్జ సురేష్ ఏపీఓ లక్ష్మి, టీఏరాజు కార్యదర్శి వాజీద్, కార్యనిర్వాహణ అధికారి, వీరస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, ' భూసాని మొగిలి పాల్గొన్నారు.

## తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



*ఖమ్మంరూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త*

ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. తమ్మినేని కృష్ణయ్య చిత్రపటానికి పూలువేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి సతీమణి మంగతాయి, కుమార్తె నాగండ్ల రజిత, కుమారుడు నవీన్‌లను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో రూరల్ ఎంపీపీ బెల్లం ఉమ, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీటీసీ వై.వరప్రసాద్, ఇంటూరి శేఖర్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోకులాష్టమి వేడుకలు

**జఫర్‌గడ్, ఆగస్టు21, ప్రభాతవార్త:**

. గోకులాష్టమి సందర్భంగా జఫర్‌గడ్ పడమరకొండపై వెలసిన నారసింహుని ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన రథంలోపెట్టి వీది వీధిలో ఘనంగా ఊరేగించుతారు. ప్రతి ఇంటిలోని మహిళలు మంగళహారతులతో తరలివచ్చి స్వామివారి ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు.

## మడికొండ ఇన్‌స్పెక్టర్ గా జి.వేణు

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 21, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ కమీషనరేట్ పరిధిలోని హన్మకొండ జిల్లా మడికొండ పోలీస్టేషన్ ఇన్స్పెక్టర్‌గా జి.వేణు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వరంగల్ మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్‌గా జయశంకర్ భూపాలపల్లిలో విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా మడికొండ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఏదైనా స్టేషన్ ఏదైనా ప్రజా సేవలో విధానం మారదన్నారు. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ విషయంలో ఉన్నతాధికారులు, ప్రజలు మన్ననలు పొందేలా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్బంగా తెలిపారు.

## ఆసరా పెన్షన్ లిస్టులో అవకతవకలు

### ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ లిస్టులో అవకతవకలు జరిగాయని గ్రామ సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి ఆరోపించారు. అదికారులు అదికార పార్టీకి సంబందించిన వారు కుమ్మక్కై లిస్టు తయారు చేశారని గ్రామ సర్పంచ్‌కు గాని ఉప సర్పంచ్‌కు గాని ఎలాంటి సమాచారం లేకుండానే డైరెక్టుగా సమావేశంలోకి తీసుకువచ్చారని ఒక సర్పంచ్‌గా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆయన మీడియా ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో లోపాలున్నాయని సెంట్రల్ ఉద్యోగులకు ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి ఇచ్చారని ఆయన ఆరోపించారు.




## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

పాల్వంచ, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చిన్నపిల్లల్లా మొక్కలను నాటితే అవి వృక్షాలై సమాజానికి ఉపయోగపడతాయని అన్నారు. నాటిన ప్రతీ మొక్కను సొంత బిడ్డల్లా సంరక్షించాలని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, నాగారం సర్పంచ్ రాజా, సెక్రటరీ నిడిగొండ రాధిక, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ, నాగారం పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్ నూనావత్ వీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ కేసుపాక రాములు, భూక్యా శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఫ్రీడమ్‌రన్‌లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:

వజ్రోత్సవంలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ర్యాలీని సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఫ్రీడమ్ రన్‌లో పాలకుర్తి నుంచి హన్మకొండకు వెళ్లుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల వెలికితీతలో తమదైన శైలిలో పనిచేస్తున్న జర్నలిస్టులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఫ్రీడం రన్‌కార్యక్రమాన్ని చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, జర్నలిస్టులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, జర్నలిస్టులు నాగన్న, తాళ్లపల్లి బాబు, మండల మోహన్, అక్కినపల్లి అంజయ్య, ఉబ్బని మల్లేశం, చిలగాని విజయ్, అర్జున్, బోసుశివ, వంగశ్రీనివాస్, సదానందం, రవి, రాజు, జోసఫ్, రంజిత్, సత్యం, మారపాక శ్రీనివాస్, నిపున్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు దీప్తిమాధురి

గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

రా ష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గూడూరుకు చెందిన చంద్రగిరి దీప్తి మాధురి ఎంపికయ్యారు. జిల్లా అథ్లెటిక్ స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్ స్ పోటీల్లో 14 సంవత్సరాల లోపు బాలికల షాట్‌పుట్ విభాగంలో ప్రథమస్థానం సాధించిన దీప్తి మాధురిని ఈనెల 24, 25 తేదీల్లో మెదక్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎంపిక చేసిందని దీప్త తండ్రి, కోచ్ శివకుమార్ తెలిపారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దీప్తిమాధురిని పలువురు అభినందించారు.

## బీసీ సెల్ సహాయ కార్యదర్శిగా అశోక్

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ మండల సహాయ కార్యదర్శిగా మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ఆకుల అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ల రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్‌లు ఇతనిని నియమిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తూ అందరి సహకారంతో పార్టీని భలోపేతం చేస్తామన్నారు. కాగా తనపై నమ్మకంతో మండల సహాయ కార్యదర్శిగా నియమించడం పట్ల అశోక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వజ్రోత్సవాల్లో భాగంగా హరితహారం

రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో సర్పంచ్ గారె నర్సయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక ఎంపిటిసి ఐత రామ్‌చందర్, ఎంపివో రాంమోహన్, వెటర్నరి డా.శృతి, ఏపీవో కుమార్‌గౌడ్, అధికారులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ మండల నాయకులు గజవెల్లి శేఖర్, చందు మల్లేష్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.





## ఆసరా పింఛన్ల గుర్తింపు కార్డులు పంపిణీ

### పార్టీలకతీతంగా పారదర్శకంగా ఆసరా పెన్షన్లు

### రానివారు ఆందోళన చెందకుండా ఆన్‌లైన్ చేసుకోవాలి

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ,ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆసరా పెన్షన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగష్టు 15 స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆసరా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 48 మందికి ఇవ్వడం జరుగుతుందని రాని వారు అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్లు పార్టీలకతీతంగా పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆసరా పెన్షన్‌లతో వృద్దుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. 3 సంవత్సరాల క్రితమే 57 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరి పెన్షన్లు ఇస్తామని చెప్పడం జరిగింది కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక మాంద్యం ఏర్పడి ఇబ్బందులు ఏర్పడడం ఎదుర్కోవడం జరిగిందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అర్హులందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పెన్షన్ రాని వారు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పీటిసి కోడెపాక సుమలత, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గెట్టి చంద్రమౌళి,ప్రదాన కార్యదర్శి గణపతిరెడ్డి,సొసైటి చైర్మన్ లింగమూర్తి, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎంపిఓ అఫ్జల్,గ్రామ కార్యదర్శి, కమిటి సభ్యులు,రైతుబంధు,దళితబందు కమిటి సభ్యులు,టీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు. నడికూడ మండల బీజేపి అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసరా పెన్షన్ కార్డు తీసుకోవడంతో తెలంగాణలో సంక్షేమ పథకాలు పార్టీల బేదం లేకుండా అందరికి అందుతున్నాయని టీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు తెలుపుతున్నారు.





## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

వాతావరణ సమతౌల్యత పరిరక్షణ వాతావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్పన్ గుంటి రజిని కిషన్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ రజిని కిషన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటస్వామి, వైస్ చైర్పన్ మునిగాల వెంకటరెడ్డి, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 11వ వార్డు అంగడిరోడ్డులో గల గిరిజన సొసైటి ఆవరణలో వార్డు కౌన్సిలర్ గంప సునిత రఘునాథ్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌రావుగౌడ్, మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

**లక్నెపెల్లిలో....**

స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్నెపల్లి గ్రామంలో ఇన్‌చార్జి ఎంపిడివో సునిల్ రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, సర్పంచ్ గోడిశాల రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.





# ముగిసిన జిల్లాస్థాయి ఫ్రీడం కప్ క్రీడలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:* స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా జిల్లాస్థాయి ఫ్రీడం కప్ క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.





బాలబాలికలకు వేరువేరుగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, 100 మీటర్లు, 200 మీటర్లు, పరుగు, షాట్‌పుట్ అంశాల్లో పోటీలు జరిగాయి. కబడ్డీలో, వాలీబాల్‌లో భద్రాచలం డివిజన్ బాలురు, బాలికల జట్లు విజేతలుగా నిలిచారు. ఖోఖోలో కొత్తగూడెం డివిజన్ బాలికల జట్టు, భద్రాచలం డివిజన్ బాలుర జట్టు, వంద మీటర్ల పరుగుపందెంలో బాలికలు అఖిల, బాలురు జట్టులో విక్రమ్, 200 మీటర్ల పరుగు పందెంలో బాలికలు వేదశ్రీ, బాలురు పి.ఉదయ్ కుమార్, షాట్ పుట్‌లో బాలికలు సుభద్ర, బాలు రు పి. వెంకటేశ్వర రావులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్, అన్నామణి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేంకుమార్, బోళ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నరేష్, స్టెల్లామేరీ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి సర్టిపికెట్ల పరిశీలన

*చుంచుపల్లి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*



ఎంసెట్ ప్రవేశపరీక్షలో ర్యాంకులు సాధించిన అభ్యర్థులు ఇంజనీరింగ్‌లో చేరేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్లాట్ బుక్ చేసుకున్న వారికి సర్టిపికెట్ల వెరిపికేషన్ చేసుకోవాలని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. 23వ తేదీ నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు ఆప్షన్లు పెట్టుకునేందుకు అవకాశం ఉంటుందని, 2వ తేదీన ఆప్షన్లు ఫ్రీజింగ్ చేస్తారని, 6వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సీట్లు కేటాయించిన కళాశాలల్లో ఫీజులు చెల్లించి ప్రవేశం పొందాలని సూచించారు. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి రెండవ విడత కౌన్సిలింగ్ ఉంటుందని అన్నారు. అక్టోబర్‌లో చివరి విడత కౌన్సిలింగ్ ఉంటుందని, మొదటి రెండు కౌన్సిలింగ్‌లలో సీట్లు రాని అభ్యర్థులు ఈ కౌన్సిలింగ్‌లో ఏదో ఒక కళాశాలలో ఆప్షన్లు ఎంచుకోవాలని సూచించారు.

## మండలంలో హరితహారం

*చుంచుపల్లి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని పెనగడప పంచాయతీలో చంద్రుకుంట హ్యాబిటేషన్‌లో ఉన్న ఐదెకరాల్లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 8 వేల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమాదేవి, రామకృష్ణ, కరుణాకర్, సర్పంచ్‌లు కళావతి, జగదాంబ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం ఏర్పాటు

*పాల్వంచ, ఆగస్టు 21 - ప్రభాతవార్త:* పాల్వంచలోని వర్తకసంఘం భవనం రోడ్‌లో వినాయమ మంటప ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూగణేష్ యూత్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరాత్రి వేడుకలు జరుపుకునేందుకు మంటపం ఏర్పాటు చేస్తున్నట్లు వారు చెప్పారు.

## స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:* భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పంజాబ్‌గడ్డ ఎనిమిదో వార్డులో జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు స్వతంత్ర్య సమరయోధులను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమాన్ని ఇర్వహించారు. కొయ్యడ రాజయ్య, బెజ్జంకి మైసయ్య, దుర్గంరాజ్యం కొమరయ్య, నాలుక లక్ష్మయ్య, అవునూరు మల్లయ్య, భూపతి పైడితలల్లి, బుల్లి దుర్గయ్య, బడుగు వెంకటమ్మ, చల్ల మల్లయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, దాసు, అంగన్‌వాడీ టీచర్లు భాగ్య, ముంతాజ్, ఆర్పీ స్వరూప, చప్పిడి నాగేశ్వరరావు, రాయుడు మాధవరావు, మోహన్ పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

*కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:* సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, జిల్లా అధికారులు పాల్గొనాలని, ప్రజలు పలు సమస్యలకు సంబంధించి లిఖిత పూర్వకంగా ధరఖాస్తు చేయాలని సూచించారు.

# ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

*చుంచుపల్లి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:* మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఏరియా జీఎం నరసింహారావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాందాస్, సత్తార్‌పాషా, ఉపేందర్‌బాబు, అనీల్, రమణారెడ్డి, నరసింహారావు, శివరాం, కవిరాజు, సీతారాం, సందీప్, చందు, కృష్ణారావు, ఆలయ కమిటీ సభ్యులు కీర్తి ఒదయ్యా, మందా శ్రీరాములు, కీర్తి కుమార్, బేతి ప్రభాకర్



తదితరులు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మతల్లికి శ్రావణమాస ఉత్సవాలు

*పాల్వంచ, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్‌లో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి గణపతి పూజ, కలశ పూజ, కుంకుమార్చన, కొత్తకుండలో బోనం తయారు చేయడం తదితర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మేళతాళాలతో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి గడ్డం భాస్కర్‌దాస్, గంగపురి నాగేశ్వరరావు, రాధాకృష్ణ, లాయర్ కృష్ణ దంపతులు, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల జాతర

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*



సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్ పంచాయతీలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్దలతో బోనాలు సమర్పించుకున్నారు. మేళతాళాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగా రాంబాయి, పెద్ద చిట్టెమ్మ, చిన్న చిట్టెమ్మ, రమ, కృష్ణవేణి, విజయ, లక్ష్మీ, పద్మ, ఆదిలక్ష్మీ, హిందూ, శ్రీవల్లి, రాధిక, పుష్ప, రమ, చైతన్య, అరుణ, ఉమ, సౌమ్య, జయ, రాధ, కిరణ్, పవన్, లాలు, ప్రసాద్, రమేష్‌లు పాల్గొన్నారు.

## గణేష్ మంటపం ఏర్పాటుకు భూమిపూజ

*పాల్వంచ, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*



పాత పాల్వంచలోని తూర్పు బజార్‌లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాత ఇంటి వద్ద గణేష్ నవరాత్రులు జరిపేందుకు ఏర్పాట్లు సాగిస్తున్నారు. ఆదివారం గణేష్ మంటపం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, వార్డు మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ దంపతులు పాల్గొని పూజలు చేశారు. నిర్వాహకులు ముత్యాల రమణమూర్తి, గంగుల చంద్రశేఖర్‌రావు, వనమా సత్యశ్రీనివాసరావు, వనమా చిన్నబాబు, ఉట్కూరి మధు, గంగుల త్రిదేవ్, ముత్యాల వంశీ, ఉట్కూర్ ప్రవీన్, అక్కిని ప్రమోద్, ఊట్కర్ ప్రశాంత్, తాళ్లూరి అభినవ్, రెడ్డి, సుంకర వీరభద్రరావులు పాల్గొన్నారు.

## గణేష్ మంటప ఏర్పాటుకు భూమిపూజ

*కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మేదరబస్తీ లెనిన్‌నగర్‌లో విజయవిఘ్నేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా నేడు ప్రథమ పందిరి స్తంభ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి ప్రతీ ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆ స్వామి కరుణకు పాత్రులు కావాలని పట్టణ సీపీఐ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ అన్నారు. అనీల్, కార్తీక్, ప్రవీణ్, మహేష్, రాము, విద్యాసాగర్, లోకేష్, జీవన్, వంశీ, శివ, రవి, యువకులు పాల్గొన్నారు.

## ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం

రఘునాథపాలెం ఆగస్టు 21 ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాల్లో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున మొక్కలు నాటారు. డివిజన్ ఉద్యాన అధికారి గుదిమళ్ల సందీప్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి శరణ్మయి, రైతులతో కలిసి రైతుల క్షేత్రాలలో మొక్కలు నాటారు. రామన్నపేట, మంచుకొండ, బూడిదంపాడు గ్రామాల్లో 3000 పామాయిల్, 4500 జామ, 11,500 బొప్పాయి మొక్కలు నాటడం జరిగింది. రైతులు మువ్వన్నెల జెండా ఎత్తుకొని సంతోషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుత్తా నరేష్, కూచిపూడి వీరయ్య, వెంకట అప్పారావు, సుధాకర్, ఉపేందర్, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ఘనంగా యూత్ ఆధ్వర్యంలో శ్రావణమాస వనబోనాలు

రఘునాథపాలెం ఆగస్టు 21 ప్రభాతవార్త



ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో శ్రావణమాస వనభోనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్త్రీలు బోనాలు పట్టుకొని ఊరేగింపుగా నడుచుకుంటూ ఆటపాటలతో పురుషులు, పిల్లలు పాల్గొని ఉత్సాహంగా శ్రావణమాస వనభోనాలు ఘనంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మంద సంగయ్య, మంద భద్రయ్య, మంద శేషయ్య, గుండేటి నాగేశ్వరరావు యూత్, పిల్లలు మంద సురేందర్, నల్లగట్ల సతీష్ తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

# రామాలయం ఇవో ఆధ్వర్యంలో నూతన గోశాల ప్రారంభం

### -జానికి సదనంకు భూమి పూజ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



దక్షిణ అయోద్య అయిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుణ్యక్షేత్రంలో నూతనగా నిర్మించిన గోశాలను ఆదివారం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శివాజి ప్రారంభించారు. అదేవిధంగా రామభక్తుల సహాకారంతో తనిషా కళ్యాణ మండపం ఆవరణలో 30 గదుల జానికి సదనం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి భూములు కలిగి ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా యటపాక మండలం పురుషోతపట్నం పంచాయతీలో స్వామి వారి ఆలయ భూముల్లో నిర్మించిన గోశాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రారంభించారు.

## రామాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



దక్షిణ అయోద్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయనే ఆలయంలోని బేడా మండపంలో వైష్ణవ సాంప్రదాయ ప్రకారం శ్రీకృష్ణునుకి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం లాలలు జోలులు కార్యక్రమం వైభోవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలులో భాగంగా నేడు స్వామి వారికి ఊట్ల పండుగ వేడుక యంత్రోత్సవం నిర్వహించనున్నారు.



## బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ ప్రమోషన్ ఇప్పించిన ఘనత తమదే

సింగరేణి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



భూగర్భగనుల్లో పనిచేస్తున్న బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్ ప్రమోషన్ ఇప్పించిన ఘనత టీబీజీకేఎస్‌దేనని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... ఇందుకు కృసి చేసిన టీబీజీకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్యలకు ప్రమోషన్ పొందిన కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. టీబీజీకేఎస్ గెలిచిన తరువాత నుంచే సింగరేణిలో బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా ప్రమోషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. సీఎంకేసీఆర్ ప్రత్యేక చొరవతో బదిలీ వర్కర్లు 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారందరికీ ప్రమోషన్లు ఇస్తున్నారన్నారు.

## ఏరియా జీఎంకు సన్మానం

సింగరేణి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



బదిలీపై వెళ్తున్న ఏరియా జీఎం నరసింహారావును ఎస్అండ్‌పీసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డులు ఘనంగా సన్మానించారు. ఎస్ఎస్‌వో రమణారెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రమేషన, జూనియర్ ఇన్‌స్పెక్టర్‌లు రామసుబ్బారావు, రాజయ్య, జమేదార్లు, పీర్ భక్తర్, ఆలీ, వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ గార్డులు కుమార్, జనార్ధన్‌రావు, గులాంగౌస్, బాలాజీ, విజయ్‌కుమార్, చంద్ర మోహన్, వీరాస్వామి, త్రిపాఠి, డేవీడ్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, వాసిరెడ్డిలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

సీనియర్ సిటిజన్లు సమాజంలో గౌరవ ప్రధంగా జీవించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడు ఎండీ సాధిక్‌పాషా అన్నారు. రైటర్‌బస్తీలోని శ్రీసత్యసాయి సమాజ సేవా ఆశ్రమంలో సీనియర్ సిటిజన్స్‌డేను ఆదివారం నిర్వహించారు. వృద్దులు, వారి సమస్యలకు ఒక రోజు అంకితం చేయడానికి అధికారికంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుమారులు తమ




తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైన ఉందని, వయోవృద్దులను నిరాధారణకు గురి చేయడం వల్ల వృద్దాశ్రమాలు పెరిగాయని ఆవేదన చెందారు. మెండు రాజమల్లు, బార్ ఉపాధ్యక్షుడు శరత్ సహమీర్, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే ఆరోపణలు చేస్తున్నారు



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

రాజకీయ లబ్ది కోసమే తనపై ఆరోపణలు చేస్తున్నారని టీఆర్ఎస్ నాయకుడు ఎంఏ రజాక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది నాయకులు వాళ్ల రాజకీయ లబ్ది కోసమే తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇటీవల దినపత్రికల్లో వచ్చిన కథనాల ప్రకారం ఆ భూమి తన తండ్రి నాటి నుంచి తన తమ్ముడికి వారసత్వంగా వచ్చిన ఆస్తిపై ఇటువంటి దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ ప్రచారం చేసిన వ్యక్తి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని ఎడల పరువునష్టం వేస్తామని అన్నారు. ఈ సమావేశంలో హఫీజ్, ప్రసాద్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## తెలంగాణా ఉద్యమకారుల
# పోస్టుకార్డుల ఉద్యమం మొదలు

ఖమ్మం, ఆగష్టు 21, ప్రభాతవార్త



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ మలిదశ ఉద్యమకారులు ఆదివారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు తెలంగాణా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని యాబై పైసలు పోస్టుకార్డు ద్వారా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వినపడేలా, కనపడే విధంగా జిల్లాలోని ప్రతి మండలంలోనూ, ప్రతి న గ్రామాల్లో పోస్టు కార్యాలయాల్లో కార్డులు ఉద్యమం చేపట్టాలని తెలంగాణా ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కెవి కృష్ణారావు ఆధ్వర్యంలో ఉద్యమకారులు సమావేశమై అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి ఖమ్మం ప్రధాన పోస్టు కార్యాయలంలో పోస్టుకార్డులు వేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ, రైస్ అన్వర్, డోకుపర్తి సుబ్బారావు, ములక సురేష్, మంచికంటి నరేష్, పద్మాచారి, లింగబోయిన సతీష్, అజీమ్, మందడపు శంకర్, గొట్టిపర్తి శ్రీనివాస్, యలమందుల జగదీష్, శ్రీనివాస్‌నాయక్, తెలంగాణీ శ్రీనివాస్, తీగల సతీష్, అశోక్‌సింగ్, బురాన్, ఆసిఫ్, రహీమ్, కాశీమ్, కొండ్రు రజనీకాంత్, మోదుగు ఆశీర్వాదం, శ్రీనివాసరెడ్డి, నాగుల్ మీరా, జావీద్ పాల్గొన్నారు.



## కమాన్‌బజార్లో
# ఘనంగా ముత్యాలమ్మ బోనాల జాతర

కార్పొరేషన్ ఆగస్టు 21 ప్రభాతవార్త

శ్రావణ మాసం నాలుగవ ఆదివారం సందర్భంగా ఖమ్మంలోని కమాన్‌బజార్ రైల్వే గేటు రోడ్డులో గల ముత్యాలమ్మ తల్లి వద్ద బోనాలు పండుగ అంగరంగవైభవంగా నిర్వహించి అమ్మవారికి భక్తులు బోనాలు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌బజార్ పెద్దలు, మాజీ కౌన్సిలర్ ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈనాటి అమ్మవారి బోనాల పండుగలో రంజిత్‌నాయక్ పాల్గొని భక్తుల పాలిట కొంగుబంగారంగా భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారికి అభిషేకాలు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెంకీ స్వామి వారి బృందం సభ్యులందరూ ఈ బోనాల పండుగలో బోనాలు ఎత్తుకొని నాట్యం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని ఖమ్మం విభాగం ప్రముఖ్ చంద్రశేఖర్, కమాన్‌బజార్ ప్రజలు, ఖమ్మం నగర భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదలకు నామ ఆపన్న హస్తం

**నామ చొరవతో పేదలకు ఆర్థిక భరోసా**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జెడ్పీచైర్మన్ లింగాల కమలరాజు**





ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 21

ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. ఎంపీ నామ చొరవతో మధిర నియోజకవర్గంలోని 113 మందికి మంజూరైన రూ.37.76లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఖమ మ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ నామ పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున పేదలను అక్కున చేర్చుకుని వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. ఒకే రోజు ఒక్క మధిర నియోజకవర్గంలోని 113 మందికి రూ.37.76లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయటం చరిత్ర అన్నారు. గతంలో సీఎం ఫండ్ నుండి సాయం కావాలంటే ఎంతో కష్టపడాల్సి వచ్చేదని, కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి అంతా మారిపోయిందన్నారు. నేడు సీఎం సహాయ నిధి నుంచి పేదలకు పెద్దమొత్తంలో ఆర్థిక చేయూతనందిస్తున్నారని అన్నారు. డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఖమ్మం మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ సతీమణి కూరాకుల యాదమ్మ, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రియాదవ్, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, చింతకాని జెడ్పీటీసీ పర్స గాని తిరుపతికిషోర్, చింతకాని మండల ఉపాధ్యక్షులు గురజాల హన్మంతరావు, పోట్ల ప్రసాద్, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, ఎర్రుపాలెం మండల రైతుబంధు కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, ముదిగొండ ఏఎంసీ డైరెక్టర్ బంకా మల్లయ్య, దిశకమిటీ సభ్యులు చింతచెర్వు లక్ష్మీ, నాయకులు పసుపులేటి వెంకట్, బంధం నాగేశ్వరరావు, వంకాయలపాటి లక్ష్మయ్య, బొర్రా నర్సింహారావు, నామ సేవా సమితి నాయకులు, ఎంపీటీసీలు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్షిప్స్, ఫీజ్‌రీఎంబర్స్‌మెంట్స్ తక్షణమే విడుదల చేయాలి

**ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి : పి.డి.ఎస్.యు**

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 21




పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబర్స్‌మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని పి.డి.ఎస్.యు. ఖమ మ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని నేడు 22వ తేదీ సోమవారం జరగబోయే ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదిన్నర సంవత్సరాలు కావస్తున్నా విద్యార్థులకు నేటి వరకు స్కాలర్‌షిప్స్, ఫీజ్ రీఎంబర్స్‌మెంట్స్ విడుదల చేయకపోవడం చాలా బాధాకరమైందని, విద్యార్థులు చదువుకోవాలంటే ఫీజులు కట్టుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతూ చదువు కొనసాగిస్తున్నారని కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ప్రగతి భవన్లో నిద్రపోతు ఎలక్షన్లకు కోట్లకు కోట్లు ఖర్చుపెడుతూ గుళ్ళ, గోపురాలకు కట్టడానికి వస్తాయి కానీ పేద విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయెంబర్స్‌మెంట్స్ విడుదల చేయటానికి డబ్బులు లేవని పెండింగ్‌లో ఉంచారన్నారు. మొత్తం రూ.3.375 కోట్ల బకాయిలు ఉన్నాయని వీటిని తక్షణమే విడుదల చేయాలన్నారు. నేడు 22వ తేదీ పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ నిర్వహించటం జరుగుతుందని కావున ఛలోకలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కాలేజీ యాజమాన్యాలను, విద్యార్థులను అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు ఖమ్మంజిల్లా కార్యదర్శి ఉపేందర్, తిరుమల బన్నీ నవీన్, వేణు పాల్గొన్నారు.

# రాఘవ కన్‌స్ట్రక్షన్ రూ.10కోట్లు ఎగనామం

**చేసిన పనులకు బిల్లులు ఇవ్వండి..!**

**విలేకరుల సమావేశంలో బాధితులు**

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 21




రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు దక్కిన పనుల్లో సబ్ కాంట్రాక్టర్‌గా బిఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్‌కు పనులు కేటాయింపులు జరిగాయని దాదాపు రూ.33కోట్ల మేరకు పనులు నిర్వహించామని, వీటిల్లో తమకు రూ.10కోట్ల మేర డబ్బులు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా రాఘవాకన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని బిఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు బి.నారాయణ, పెద్ది నర్సింహారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో యంత్రాలను అద్దెకు తీసుకువచ్చి ఉదంతాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి అప్పులు చేసి పనులు నిర్వహించామని, వీటికి ఇవ్వాల్సిన బిల్లులు తమకు ఇవ్వకుండా రాఘవా కన్‌స్ట్రక్షన్స్ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సుమారు రూ.100ల పనిచేస్తే కేవలం 20 నుండి 25శాతం మేరకే బిల్లులు చెల్లిస్తు వచ్చారని, మిగిలిన సొమ్ము ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. డబ్బుల విషయంపై అడిగేందుకు వారి కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో వారి సిబ్బంది చేత దాడులు చేయించారని ఆరోపించారు. తమకు రావాల్సిన బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని, అప్పులు చేసి పనులు నిర్వహించామని, వాటిని తీర్చే పరిస్థితి లేదని, తమ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవటమే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.




## సీపీఐనేత అయోధ్య సతీమణిని పరామర్శించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు21 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం హైదరాబాద్ గమన్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యావారి సతీమణిని పరామర్శించారు. ఆమెకు అందుతున్న వైద్యసేవల గురించి ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ఎర్రంశెట్టి నందకిషోర్‌ను ప్రభుత్వవిప్ రేగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ పీవీచారి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు సభకు తరలిన బీజేపీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు21 :



మణుగూరు మండలంలోని బీజేపీ నాయకులు ఆదివారం మునుగోడు బహిరంగసభకు భారీగా తరలివెళ్లారు. మణుగూరు మండలంతోపాటు అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, కరకగూడెం మండలాల నుంచి సైతం బీజేపీ సభకు ప్రత్యేక వాహనాలలో మునుగోడు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పున్నం భిక్షపతి, పట్టణ అధ్యక్షులు రమేష్, బ్రహ్మతేజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా హరితహారం

అశ్వాపురం,ఆగష్టు21,ప్రభాతవార్త.

స్వాతంత్ర్య వజ్రోత్స వాల వేడుకలలో భాగంగా ఆదివారం మొండికుంట పంచాయితీలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా క్రీడాప్రాంగణంలోని ఖాళీప్రదేశంలో మొక్కలు నాటారు. ఎంపీటీసీ కమటం నరేష్,ఫీల్డ్ అసిస్టెంట్ బాస్కర్,పంచాయితీ కార్యదర్శి సైదులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-మణుగూరు జడ్పీటీసీ**

**పోశం నర్సింహారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు21 :



మణుగూరు మండలంలో భారతస్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం మణుగూరు మున్సిపాలిటీ, మండలపరిధిలో భారీఎత్తున మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు పాల్గొని మాట్లాడుతూ.. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం భారతస్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తుందని, అందులో భాగంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మండలంతో పాటు మున్సిపాలిటీలో పెద్దఎత్తున మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కల పెరుగుదలకు అవసరమైన చర్యలను అధికారులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎఫ్ఆర్వో ద్వాలియా, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, ఏపీవో ఉదయశ్రీ, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, ముద్దంగుల కృష్ణ, తాతా రమణ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 26న ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్ ముట్టడి

**-ఐఎఫ్‌టీయూ కొత్తగూడెం**

**రీజియన్ కార్యదర్శి**

**ఆర్.మధుసూదన్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు21 :




సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దఎత్తున కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టీయూ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం చర్చలకు రాకుండా సింగరేణి కాంట్రాక్టు కార్మికులపట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తుందని, సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆందోళనలో భాగంగానే కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలను ముట్టడి చేయాలని జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 26న మణుగూరులో ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్ ముట్టడి నిర్వహిస్తున్నామన్నారు. వచ్చేనెల 9తర్వాత నిరధిక సమ్మెకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.అశోక్, ఎండీ గౌస్, బ్రాంచి నాయకులు బి.జానయ్య, జె.యాకయ్య, పి.సంజీవరెడ్డి, ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల ముగింపు వేడుకలకు ప్రజాప్రతినిధుల ఆహ్వానం

అశ్వాపురం,ఆగష్టు21,ప్రభాతవార్త.

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలమేరకు నేడు హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్రప్రభుత్వం నిర్వహించనున్న 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలకు హాజరయ్యేందుకు నియోజకవర్గానికిచెందిన ప్రజాప్రతినిధులకు ఏసీబస్సును ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ వి సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మణుగూరు నుండి ఇంద్ర బస్సు సోమవారం తెల్లవారుజామున బయలుదేరి అశ్వాపురంలోని గౌతమీనగర్ కాలనీ గేటువద్ద 4గంటలకు చేరుకుంటుందని ఎంపీపీ,జెడ్‌పీటీసీ,పీఏసీఎస్ అధ్యక్షులు,జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు,జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కోడూరి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి ఒకటో వార్డు సభ్యుడు టీఆర్ఎస్ నాయకుడు పరికి నవీన్ 50 కిలోల బియ్యాన్ని అందజేయడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరి వెంట మామిడి వేణు, పొడేటి కిషోర్, కోడూరి శ్రీను, చందు, అజయ్, ఏసేబ్, ఉన్నారు.

## సీపీఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మృతి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



సీపీఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ది వెంకటేశ్వర్లు (68) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సిద్ది వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో ఉన్న ఆయన స్వగృహంలో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్‌లు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

## మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

*దమ్మపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:*



వజ్రోత్సవాలను పురస్కరించుకొని దమ్మపేట మండలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటడం జరిగింది. ఈ క్రమంలో మల్లెపూల వాగు కట్ట క్రింద తాటి విత్తనాలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి సోయం ప్రసాద్, ఆప్కారి సిఐ నాగయ్యలు పాల్గొని మొక్కలు నాటారు. అదే విధంగా వడ్లగూడెంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో జరిగిన



కార్యక్రమంలో ఎంపిపి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జీవకోటికి మొక్కలు ఎంతో ఆధారమని ఇందుకుగాను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతీ ఏడాది హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, పశువైద్యులు రమేష్, మడకం సుశీల రాజేష్, ఎర్ర వసంతరావు, కాసాని నాగప్రసాద్, మంగేష్‌రావు, వెంకటేశ్వరావు, ఆప్కారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని అశ్వారావుపేటలో ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, పల్లె ప్రకృతి వనం, నెహ్రూ నగర్, పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో పాలొనగన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మొక్కలు నాటి మాట్లాడుతూ వజ్రోత్సవాలను పురస్కరించుకొని సిఎం కెసిఆర్



ఆదేశాల మేరకు రాష్ట్రం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని ప్రత ఒక్కరూ మొక్కలు నాటాలని,



సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజర్ అబ్దుల్‌రెహ్మాన్, ఎస్ఐ చల్లా అరుణ, సిడిపిఓ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామస్వామి దేవాలయంలో కృష్ణాష్టమివేడుకలు



లింగాలఘణపురం, ప్రభాతవార్త:

లింగాల ఘణపురం మండలం నవాబుపేట గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి రోజు కాకుండా దశమి రోజు ఇక్కడ చేయడం ఆనవాయితీ ప్రకారం పూర్వకాలం నుంచి ఉట్లు కొట్టడం జరుగుతుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈవో శేషభారతి ఆధ్వర్యంలో నిర్వహించగా, సంబంధిత అధికారి కుర్రెముల మోహన్, ఆలయ సిబ్బంది, పూజారులు, గ్రామస్థులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామాలయం నుంచి శివాలయం వరకు ఊరేగింపుగా ఉత్సవ మూర్తులతో స్వామివారి పల్లకిసేవను పద్మశాలి వాహనకార్లు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని గ్రామపంచాయతీ చౌరస్తావద్ద ముదిరాజ్‌కులస్తులు, గ్రామస్తులు పాల్గొని కృష్ణాష్టమి ఉట్టివేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బూడిదజయరాజేశ్వర్, తండకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్ధికసహాయం

**పాలకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన మెకానిక్ జి.నర్సయ్య గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందడంతో తోటి మెకానిక్‌లు ఆదివారం ఆ కుటుంబానికి ఆర్థికసహాయం అందచేశారు. నర్సయ్యకుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న తోటి మెకానిక్‌లు బక్కెర రవి, కారుపోతుల శ్రీనివాస్, సోమనర్సయ్య, యాదగిరి, ఉపేందర్, సుధాకర్, దేవయ్య, సోమన్న, ఆంజనేయులు, మరికొంతమంది సిబ్బంది తమకు తోచిన ఆర్థికసహాయంగా రూ.20వేల నగదును నర్సయ్యకుటుంబానికి అందచేసినట్లు మెకానిక్‌లు తెలిపారు.



# మహాగణపతి దేవాలయంలో ఉత్సవాలు ప్రారంభం



**జనగామ టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
జనగామ జిల్లా

కేంద్రంలోని గణేష్‌వార్డులోని సిద్ధి బుద్ధి సమేత మహాగణపతి దేవాలయంలో మహా ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆదివారం పందిరి గుంజ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షులు దోర్నాల రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమం దోర్నాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో ప్రేమలతారెడ్డి, జిల్లా సత్యనారాయణ, దాసరి శ్రీనివాసులు, ఆలేటి నరేందర్, ఉపాధ్యక్షులు చింతకింది వేణు, సెక్రటరీ లగిశెట్టి కృష్ణ, ట్రెజరర్ గర్దాస్‌మురళి, ప్రధాన సలహాదారులు లగిశెట్టి ప్రభాకర్, ప్రధాన కార్యకర్తలు చింతకింది శ్రీహరి, గొంగిడి చిరంజీవులు, గొంగిడి లక్ష్మణ్, బూరెల రామకృష్ణ, మధు, కొట్కొజు రవీందర్, చింతకింది సతీష్ కార్యకర్తల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.




## ఫ్రీడమ్ కప్ పోటీల్లో మండల విద్యార్థుల ప్రతిభ



*దమ్మపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:*

జిల్లా స్థాయిలో జరిగిన ఫ్రీడమ్ కప్ పోటీల్లో దమ్మపేట మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ఎంఇఓ లక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఖోఖోలో ప్రధమ, వాలీబాల్‌లో ద్వితియ, కబడ్డీలో ద్వితియ స్థానాల్లో రాణించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను మండల ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు పవన్ కుమార్, నాగమణి, కృష్ణ, రామారావు, భద్రం, రామనాధం తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ ఏజెంట్‌ల వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్యాయత్నం

### చికిత్స పొందుతూ మృతి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:*



లోన్ రికవరీ ఏజెంట్‌ల వేధింపులు తాళలేక ఓ యువకుడు మరణించిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన మక్కళ్ళ నాగరాజు(30) పట్టణంలో ఓసెల్ ఫోన్ దుకాణంలో మూడు నెలల క్రితం వాయిదా పద్దతిలో రెండు సెల్‌ఫోన్‌లను బజాజ్ ఫైనాన్స్ ద్వారా తీసుకున్నాడు. కాగా నాగరాజు ఇఎంఐలను పెండింగ్ లేకుండా కట్టడంతో సిబిల్ కోర్ ట్రాక్ బజాజ్ ఫైనాన్స్ వాళ్ళకు మంచిగా కనిపించడంతో వెంటనే రూ.1లక్ష లోన్ ఇస్తామంటూ నాగరాకు పదే పదే ఫోన్‌లు చేశారు. ఈ క్రమంలో చేసేది లేక నాగరాజు లోన్ రూ.1లక్ష తీసుకోగా నాగరాజు ఖాతాలో డబ్బులు జమకాబడ్డాయి. ఇంట్లో భార్య అనారోగ్యంతో బాదపడుతుండగా కుటుంబ ఆర్థిక, వైద్య అవసరాలకు ఆ డబ్బులు ఉపయోగపడ్డాయి. కాగా ఇఎంఐ చెల్లింపులో నాగరాజుకు రెండు నెలల పెండింగ్ ఏర్పడంతో రికవరీ ఏజెంట్‌లు నాగరాజుని వినాయకపురం నుండి బండిపై ఎక్కించుకొని వెళ్ళే ప్రయత్నం చేయగా గ్రామస్థులు అడ్డుకోవడం జరిగింది. లోన్ రికవరీ ఏజెంట్‌లు మరోమారు ఇంటికి వచ్చి నాగరాజును మానసికంగా ఒత్తిడి చేయగా మనస్థాపానికి గురైన నాగరాజు మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. స్థానికులు గమనించి పేటలో చికిత్స అందించి ఖమ్మం వైద్యశాలకు తీసుకువెళ్ళగా పరిస్థితి విషమించి శనివారం రాత్రి మరణించాడు. దీంతో మృతుడి కుటుంబం రోడ్డున పడింది.

## 28వ రోజుకు చేరిన విఆర్ఎల సమ్మె

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:*



పలు డిమాండ్‌ల సాధనకై విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఐఎన్‌టియుసి రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కౌన్సిల్ మెంబర్ ఐనపులి హనుమంత్ బాబు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఎలకు ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో చేసిన హామీ మేరకు ప్లేస్కేల్ జీవో అమలు చేయాలని, ప్రమోషన్‌లు కల్పించాలని, విఆర్ఎల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల విఆర్ఎలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో టిడిపి నేత మృతి

### -తండ్రికి తలకొరివి పెట్టిన తనయ







కారేపల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో సింగరేణి మండల తెదెపా నాయకులు మన్నెపల్లి వసంతరావు(48) ఆదివారం మృతి చెందారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలానికి చెందిన తెదెపా నాయకుడు మన్నెపల్లి వసంతరావు అదే మండలం సూర్యాతండాకు చెందిన బానోతు రాంధన్‌తో కలసి ద్విచక్రవాహనంపై వసంతరావు కుటుంబసభ్యుల ఇంట్లో శుభకార్యానికి ఆదివారం తెల్లవారుఝామున వెళుతుండగా మంచుకొండ సమీపంలో వెనుకనుండి వస్తున్న కారు ఢీ కొనటంతో వసంతరావు అక్కడిక క్కడే మృతి చెందాడు తీవ్ర గాయాలపాలైన రాంధన్‌ను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థతి విషమించటంతో హైద్రాబాద్‌కు తరలించారు గత కొన్నేళ్లుగా టిడిపి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటంతోపాటు కార్యకర్తలను చైతన్యపరిచే వసంతరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల స్నేహితులు,పార్టీ కార్యకర్తలు,నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు మండల తెదెపా ఆధ్వర్యంలో టిడిపి జెండా కప్పి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సింగరేణి వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు పోలూరి రామారావు, బోడ మంగీలాల్, గ్రామశాఖ అధ్యక్షులు ఎండి యాకూబ్ ఆలీ, కొండలరావు, ఏన్కూరు ఎంపిపి అరెం వరలక్ష్మి,దూదిపాళ భాస్కర్‌రావు, నూతలపాటి రవి,కంచి రమేష్‌నాయుడు, చిన్ని శ్రీనివాసరావు,డి సారయ్య, వాకాటి సురేష్, డి శంకర్, దేవప్రకాష్, బి రవీందర్, మేకల యాదగిరి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వైరా నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు రాందాస్‌నాయక్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు మేదర వీరప్రతాప్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, సింగరేణి ఎంపిటిసి-2 జడల వసంత ఉన్నారు. కాగా రోడ్డు ప్రమాదంలో తండ్రి వసంతరావు చనిపోవడంతో కూతురు మన్నెపల్లి జయసాహితీ తండ్రికి అంత్యక్రియలు నిర్వహించింది.

# సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి





వైరా,ఆగస్ట్21,ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించే వైద్యశిబిరాన్ని వరుసగా 86వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ అధిక వర్షాలు వలన మురికి నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెందుతాయని, కావున డెంగీ, టైఫాయిండ్, మలేరియా తదితర విష జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో వివిధ రకాల వైరస్‌లు మరల విజృంభించే అవకాశం ఉందని, నిపుణులు అంచనా వేస్తున్న నేపదనయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షుగర్, బిపి మందులను దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరోలకు సంబంధించిన పరీక్షలు నిర్ణీత కాల వ్యవధిలో చేయించుకోవాలని అన్నారు. తుఫాన్, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు వైద్యసేవలను అందించారు. శశరత్ మ్యాక్ ఐ కేర్ సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం బాధునయలు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, బొంతు సమత, కంభంపాటి సత్యనారాయణ, మాదినేని రజిని, శీలం నారాయణరెడ్డి, అనుమోలు రామారావు, గుమ్మా నర్సింహారావు, తాటి కృష్ణకుమారి, మంగయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ హోవనం అష్టోత్తర శత కలశాభిషేకం మహోత్సవం





వైరా,ఆగస్ట్21,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి గ్రామ సమీపంలోని పులిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో పవిత్ర శోభా పవిత్రోత్సవ సహిత లక్ష్మీనరసింహా సుదర్శన్ హోవనం అష్టోత్తర శత కలశాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. అనంతరం యాగం కార్యక్రమాలను ప్రారంభించారు. యాగశాలలో పుణ్యాహవచనం దీక్షాధారణ అఖండ దీపారాధన మృత్యుం గ్రహణం అంకురార్పణ అగ్ని ప్రతిష్ఠాపన లోక కళ్యాణార్ధం సుదర్శన లక్ష్మీనరసింహ హోమం కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ప్రసాద్, ఉత్సవాల కమిటీ ఇంచార్జి జగన్మోమన్‌రావు మాట్లాడుతఊ శ్రీలక్ష్మీనరినసంహాస్వామి దేవాలయంలో ఈ నెల21వ తేది నుండి 23వ తేది వరకు పులికొండ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా యాగశాలలో శ్రీలక్ష్మీనరినసంహాస్వామి యాగం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, 23వ తేదీన శ్రీలక్ష్మీనరినసంహాస్వామి వారి కళ్యాణం, మహా అన్నదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ అధికారులు వేణు గోపాల్, నరసింహులు, పివి.రమణ, వెంకటేశ్వర్లు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, గ్రామ సర్పంచ్ పసుపులేటి వినోద, ఎసైనస వీరప్రసాద్, ఆలయ పూజారి అనంతాచార్యులు, నంబూరి వెంకటేశ్వరరావు దంపతులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రియాన్స్‌ను ఆశీర్వదించిన మదన్‌లాల్

వైరా,ఆగస్ట్21,ప్రభాతవార్త:

వైరా శాంతినగర్ మిట్టపల్లి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో భారత్ టుడే ఛానల్ టివి రిపోర్టర్ సత్తెనపల్లి లక్ష్మణాచారి, ఉమారాణి దంపతుల కుమాఉడు చిన్నారి ఫ్రియాన్స్ అన్నప్రాసన వేడుక కార్యక్రమానికి వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై చిన్నారి ప్రియాన్స్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## సునీత దీక్షకు ప్రజాసంఘాల సంఘీభావం



కారేపల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త

సింగరేణి మండలం ఎర్రబోడుకు చెందిన సునీత తన భర్త కోసం చేపట్టిన దీక్షకు ఆదివారం ప్రజాసంఘాల ప్రతినిదులు, మహిళా ప్రతినిదులు సంఘీభావం తెలిపారు. తన భర్తను అప్పగించాలంటూ 3 రోజులుగా అత్త ఇంటి ముందు నిరసన తెలుపుతున్న క్రమంలో శనివారం సునీత పై భర్త వేణు బంధువులు దౌర్జన్యం చేసి దాడికి యత్నించారు అయినా సునీత నిరసనను కొనసాగిస్తుంది. ఆమెకు నా య్యయం జరిగేంతవరకు మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేసిన వేణుపై, కోడలిపై అత్తమామలు దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఐకెపి వివోల జిల్లా ప్రదాన కార్యదర్శి కుర్రా శ్రీనివాసరావు తెరాస మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, శ్రీనివాస్, బొమ్మనబోయిన రాములు డిమాండ్‌చేసారు. సంఘీబావం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కమిటి సబ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, ఎన్డీ కార్యదర్శి వై ప్రకాష్, పివోడబ్ల్యు నేత వై జానకి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్‌లు బాదితురాలు సునీతకు అండగా నిలుస్తామని పోలీసులు జోక్యం చేసుకుని సునీత భర్త వేణును రప్పించాలని కోరారు

## పర్యావరణ పరిరక్షణకు హరిత హారం



కారేపల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన మెగా హరితహారం కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి విద్యాచందన, అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం మెగా హరితకార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలను నాటుతుందని అన్నారు నాటిన ప్రతి మొక్కను పరిరక్షించటంతోపాటు వాటి సంరక్షణను చేపట్టాలన్నారు. ఇప్పటికే పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రహదారుల కిరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్‌కింద పెరిగిన మొక్కలను ఉపయోగించాలన్నారు ఎంపిడివో కార్యాలయంలో 400 మొక్కలన నాటుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసిలు ఇమ్మడి రమాదేవి, జడల వసంత, పంచాయతీ కార్యదర్శి ఏకలక్ష్మి, ఈజిఎస్ టిఎ వసంతకుమార్,



## స్వాతంత్ర్య సమరయోదునికి ఘన సన్మానం



*ముదిగొండ,ఆగస్టు 21, ప్రభాతవార్త :*
మండలలోని భాణాపురం గ్రామంలో స్వాతంత్ర్య సమరయోదులు అయినటువంటి ఆవుల రామిరెడ్డికి వజ్రోత్సవంలో భాగంగా ఆదివారం వైఎస్ఆర్ టీపీ మండల అద్యక్షుడు సామినేనిరవి ఆద్వర్యంలో వైఎస్ఆర్ టీపీ బాణాపురం గ్రామ అద్యక్షులు మరికంటి శ్రీనివాసరావు చేతుల మీదుగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా వైఎస్ఆర్ టీపీ జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు మద్దెల ప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ.... అప్పటి స్వాతంత్ర్య సమరయోదులు ఎంతో కష్టపడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్య తెచ్చారని వాళ్ళ కష్టం ఫలితంగా ఇప్పుడు దేశం సుబిక్షంగా ఉందని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఆవుల లక్ష్మారమారెడ్డి, వైఎస్ఆర్ టీపీ చింతకాని మండల అద్యక్షులు వాక వీరారెడ్డిలు అదే విధంగా మండల నాయకులు ముహూర్తాల సంజీవరెడ్డి, మరికంటి రామయ్యగౌడ్, మరికంటి వెంకట్, బెల్లకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బంగారు మైసమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవం



*ముదిగొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త :*
మండల కేంద్రంలోని ముదిగొండ ఎస్సీ కాలనీ వాసులు ఆదివారం బంగారు మైసమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవాన్ని అంగరంగ



వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రావణమాసం ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించటమే కాకుండా , సామూహిక బోనాలతో పాటు చిన్నారులు,పెద్దలు, మహిళలు భారీ ఊరేగింపులో వారి ఆటపాటలతో ఆనందంగా డాన్స్ వేస్తూ అందరిని అలరించారు. బోనాలు ఎత్తుకున్న మహిళలు, చిన్నారులు మేళాతాలలతో ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి తమను చల్లగా చూడాలని, తల్లికి మొక్కులను తీర్చుకున్నారు. దీంతో ముదిగొండ కాలనీలో పండుగ వాతావరణం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో ముదిగొండ సర్పంచ్ దంపతులు మందరపు వెంకన్న, లక్ష్మీ, మాజీ సర్పంచ్ దంపతులు ఉసికల రమేష్, సుధారాని, ఎంపీటీసీ దంపతులు బలంతు యుగేందర్, జయమ్మ, మందరపు వెంకయ్య,పద్మ, గుర్రం వెంకయ్య, బుర్ర సంగయ్య, ఊట్కూరు నాగేశ్వరరావు, ఉమారావు, కొరివి పుల్లయ్య, కృష్ణ, ఇరుకు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మాలకుంటలో వనమహోత్సవం



*పెనుబల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త ::*
స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని బ్రహ్మాలకుంట గ్రామపంచాయితీలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో ఎంపీపీ లక్కినేని అలైఖ్యా వినీల్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహాలక్ష్మి, సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త ::*



ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని కల్లూరు తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. మండలంలో 49,500 మంది ఓటర్లు ఉండగా, 5 వేల మంది ఓటర్లు తమ ఓటర్ కార్డుకు గరుడ యాప్‌లో ఆగస్టు 1 నుండి ఆధార్ అనుసంధానం అయినట్లు తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవడానికి ఎన్నికల కమీషన్ సదుపాయం కల్పించిందని అన్నారు. ఆగస్టు 1 నుంచి మీ సేవ కేంద్రాల ద్వారా అనుసంధానం చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకోవడానికి ఫామ్ సిక్స్, ఇంతకు ముందు రిజిస్ట్రేషన్ అయి ఉంటేనే సిక్స్ బి అభ్యంతరాలకు 7 షిఫ్టింగ్, ఎఫిక్ కార్డులో తప్పుల సవరణకు ఫాం 8 వినియోగించాలని కోరారు. ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ తప్పనిసరి అని ప్రతి ఓటరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అనుసంధానం చేసుకోవాలని పేర్కొన్నారు. గరుడ యాప్ ద్వారా నూతన ఓట్లు నమోదు సవరణలు అనుసంధానం లాంటి కార్యక్రమాలో మండల పరిధిలో పోలింగ్ బూత్‌ల ద్వారా ముమ్మరంగా చేస్తున్నట్లు తహాశీల్దార్ తెలిపారు.

## ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం



*తల్లాడ, ఆగస్టు 21, ప్రబాతవార్త*
వజ్రోత్సవ కార్యక్రమంలో బాగంగా మండలంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. అన్నారుగూడెం, గోపాలపేట, మల్లారం, కలకొడిమ, బస్వాపురం, తల్లాడలలో మొక్కలు



నాటే ప్రక్రియను ఎండివో రవీంద్రారెడ్డి పర్యవేక్షించారు. కలకొడిమ, బస్వాపురంలలో ఎపివో కోటయ్య పర్యవేక్షించగా కార్యక్రమంలో ఈసి నజీర్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు




## కల్లూరులో వనమహోత్సవం



*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*
భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని ఎన్ఎస్‌పి కెనాల్ సైట్ నందు ఆదివారం బ్లాక్ ప్లాంటేషన్ 1000 వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌బాబు,ఎంపిడిఓ, ఎంపిఓ, ఏపిఓ, సర్పంచ్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు నీరజ, ఈఓ కృష్ణారావు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీపీ, జట్పీటీసీ

*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*



హైద్రాబాద్ ఔటర్ రింగ్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తులను గమనించిన చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి, కల్లూరు ఎంపీపీ బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ మానవత్వంతో స్పందించి తక్షణమే హుటాహుటీన వైద్యశాలకు తరలించేందుకు కృషి చేశారు. హైద్రాబాద్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ కుటుంబ సభ్యులకు జరిగిన కారు ప్రమాదంలో అప్పుడే అటుగా వెళుతున్న వీరు స్పందించి, వాహనంలో బాధితులను ఆసుపత్రికి తరలించారు. మానవత్వం చాటుకుని తక్షణమే ఆసుపత్రి తరలించేందుకు కృషి చేసిన వారిని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి హరీష్‌రావుకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



*పెనుబల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త ::*
తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఇటీవల సత్తుపల్లిలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు, శంకు స్థాపనకు వచ్చిన సందర్భంగా కల్లూరు, పెనుబల్లి మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు తనఖీ చేయగా ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి వైద్య విధాన పరిషత్ హాస్పటల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా, ఆదివారం పెనుబల్లి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి 30 పడకల భవన నిర్మాణానికి రూ. 7.50 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేయటం పట్ల మంత్రి హరీష్‌రావును సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి ధన్యవాదాలు తెలిపారు. పెనుబల్లి మండల ప్రాంత ప్రజల తరఫున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి తన్నీరు హరీష్‌రావులకు ఎమ్మెల్యే సండ్ర హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న దళితబంధు





**కూసుమంచి ఆగస్టు 21 ప్రభాతవార్త**

దళితుల జీవితాల్లో వెలుగులు నింపే పథకం దళితబంధు పథకం అని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో దళితుల కుటుంబాలు ఆర్థికంగా స్వాలంబన సాధించాలని ప్రవేశపెట్టిన దళితబంధు పథకం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే కందాళ అన్నారు. ఆదివారం నాయకన్‌గూడెం గ్రామంలో ఇటీవల దళితబంధు పథకం కింద ఎంపికయిన మోదుగు, వీరబాబుకు చెందిన కిరాణా జనరల్ స్టోర్‌ను లబ్ధిదారుడి చేత ఎమ్మెల్యే ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇచ్చిన యూనిట్‌లను చక్కగా ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదిగి మరికొంతమందికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసాని సైదులు, ఎంపిపి బానోత్ శ్రీనివాస్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపిడిఒ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన

**కూసుమంచి ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. మండల కేంద్రంలో రైతు ఆగ్రోస్కిం కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న





వజ్రోత్సవాల్లో భాగంగా నాయకన్‌గూడెం, మంగలితండా గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తెరాస నాయకుడు వీరారెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడటంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. చంద్యాతండా, రాజుపేట బజార్‌లలో నవదంపతులు రాంమోహన్, చందన, ప్రసాద్, త్రివేని, వీరబాబు, శిరీష దంపతులను ఆశీర్వదించారు. ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన గడ్డం అనసూర్యమ్మ, గుగులోత్ హనుమంతుల చిత్రపటాలకు



పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిపి బానోత్ శ్రీనివాస్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఉన్నం బ్రహ్మయ్య, నాయకన్‌గూడెం సర్పంచ్ కాసాని సైదులు,



నాయకులు కందిబండ జయప్రకాష్, జహంగీర్, తహశీల్దార్ మీనన్, ఎంపిడిఒ కరుణాకర్‌రెడ్డి, ఎంపిఓ మేడూరి రాంచంద్రరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నేలకొండపల్లిలో ఉట్ల పండుగ

**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీరాజగోపాలస్వామి దేవాలయాల పాలక మండలి కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నేలకొండపల్లి గ్రామం నందు ఉట్లుగొట్టు పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఉట్లనుగొడుతూ యాదవ కులస్తులు అత్యంత ఉత్సాహంగా వేడుకగా జరిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, దేవాలయాల ఈవో పి.నారాయణాచార్యులు, అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, ముడుంబై రామానుజాచార్యులు, గ్రామ పెద్దలు వంగవీటి నాగేశ్వరరావు,



గొలుసు రవి, కందిమళ్ళ హరిబాబు, కైలాసపు వెంకటేశ్వర్లు, దాసరి రామారావు, దేవాలయాల పాలక మండలి సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మ బోనం ఎత్తుకున్న నగర మేయర్ గుండు సుధారాణి

**పోచమ్మమైదానం, ఆగస్టు 21, ప్రభాతవార్త**

శ్రావణమాసంలో ప్రారంభమయ్యే పోచమ్మ బోనాల కార్యక్రమం గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని అత్యంత ప్రాచీన ప్రసిద్ధిగాంచిన పోచమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రేత్యక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకున్న నగరమేయర్ గుండు సుధారాణి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగ ప్రజలందరికీ పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు నగర ప్రజలు బోనాల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి బోనాలు సమర్పించుకొని ప్రజలు



ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ముఖ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నిరసన ర్యాలీ




**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

రాజస్దాన్ రాష్ట్రంలో అగ్రవర్ణాల అమానుష దారుణ చర్యల వలన మృతి చెందిన చిన్నారి దళిత విద్యార్ధి ఇంద్రకుమార్ మేఘావల్ మృతికి నిరసనగా ఆదివారం కోనాయిగూడెం గ్రామం నందు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. చిన్నారి విద్యార్ధి మృతికి కారణమైన ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని, ఈ నెల 23వ తేదీన చేపట్టనున్న విద్యా సంస్ధల బంద్‌ను విజయవంతం చేయాలని వారు నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ పాలేరు డివిజన్ కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య, నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ కన్వీనర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు. కోనాయిగూడెం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వడ్లమూడి నర్సయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, రాజేష్, వడ్లమూడి రాంబాబు, గురుస్వామి, సైదులు, కృష్ణ, రేవంత్, రాములు, వెంకటేశ్వర్లు, అచ్చుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిని సర్పంచ్ రాధాకృష్ణ

**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో సందర్భంగా కొత్తకొత్తూరు గ్రామం నందు నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆగ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ గ్రామంలోని వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటి నీరు పోసారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెంబర్ బాబూరావు, వార్డు మెంబర్‌లు పాగర్తి సుధాకర్, దేవరశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని వీధులలో ఘనంగా ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాయలయం పాలకమండలి చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, ఆదేవాలయం ఈవో పి.నారాయణాచార్యులు, అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, దేవాలయ పాలకమండలి సభ్యులు మోరం మల్లయ్య, గోరెంట్ల నర్సింహరావు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, కైలాసపు కోటేశ్వరీ, మల్లారపు మణెమ్మ, కృష్ణవేణి, దేవాలయం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి వారి సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే పొదెం వీరయ్య



భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

హరితహారంలో భాగంగా గ్రీన్ భద్రాద్రి మరియు గ్రామ పంచాయతీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ పూర్వం భద్రాచలం అడవుల ఉండేవని, చాలా వరకు చెట్లను నరికి వేయటం వలన భద్రాచలం మొక్కలు చాలా తగ్గిపోయాయని, గ్రీన్ భద్రాద్రి వారు గత 10 సంవత్సరాల నుండి నిరంతరాయంగా మొక్కలు నాటటం వలన భద్రాచలం మరలా అడవిని తలపించేలా మొక్కలు వృక్షాలుగా మారి, వారి సేవకు దార్కాణంగా నిలుస్తున్నాయని, గ్రీన్ భద్రాద్రి వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి గౌరవ సలహాదారు అబ్రహాం మాట్లాడుతూ ఈ కొత్త మార్కెట్ మొక్కలు నాటటం వలన మార్కెట్‌కి వచ్చే వారికి, వ్యాపారస్తులకు చల్లటి వాతావరణం, చల్లటి నీడని ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్న గ్రీన్ భద్రాద్రి వారి సేవలు మరవలేనివని ప్రసంశించారు. గ్రీన్ భద్రాద్రి గౌరవాధ్యక్షులు లయన్ డా.గోళ్ళ భూపతిరావు, బోగాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి మొక్కలు నటే కార్యక్రమాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, కోశాధికారి శ్రీరంగం సంపత్, గౌరవాధ్యక్షులు లయన్ డా. గళ్ళ భూపతిరావు, లయన్ బోణాల నాగ సూర్యనారాయణ, లయన్ బోగాల శ్రీనివాస రెడ్డి, నరేష్, సతీష్ గంగాభారతి, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

# బండారిగూడెం పాఠశాలకు రాష్ట్ర స్థాయి అవార్డు

## -ఏజెన్సీలోని పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డు

## -ప్రధానోపాధ్యాయిని కృషి ఫలితమే అంటున్న గ్రామ పంచాయతీ సర్పంచ్



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భద్రాద్రికొత్త గూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోనున్న బండారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డు



అభించింది ఈ మేరకు విద్యాశాక ఉన్నతాధికారుల నుండి ఆదివారం ఆదేశాలు జారీ అయ్యాయి గత నెల జూలై 6వ తేదీన జిల్లా స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పరస్కార్ అవార్డును ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావుజిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాలలోని పలు అంశాల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిన బండారిగూడెం పాఠశాలను రాష్ట్ర స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఎంపిక కొరకు జిల్లా అధికారులు పంపిచారు. రాష్ట్రస్థాయిలో కూడా ఈ పాఠశాలను స్వచ్ఛ విద్యాలయంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ అవార్డును జాతీయ స్థాయిలో కూడా అవార్డు దాక్కాలని స్థానిక సర్పంచ్ కాటిబోయిన చిపకప వెంకటేశ్వర్లు అన్నారు. కనీస బస్సు సౌకర్యం లేని గిరిజన ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో ఉన్న బండారిగూడెం పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో అవార్డు దక్కడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావును ఆయన అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా అవార్డు సాధించుటకు ఈ పాఠశాల అన్ని విధాల అర్హత ఉందని పాఠశాల విద్యా కమిటీ చైర్మనన కుంజ నాగేశ్వరరావు తెలిపారు. ఈ అవార్డును కైవసం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయుని కృషి అభినందించదగ్గ విషయమని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ప్రజల సహకారంతోనే అవార్డు సాధ్యమైందని బెక్కంటి అన్నారు. ఏజెన్సీలో ఉన్న బండారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డును కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కాటిబోయిన చిన్న వెంకటేశ్వర్లు విద్యా కమిటీ చైర్మన్ కుంజ నాగేశ్వరరావు మరియు గ్రామస్తుల సహకారంతోనే ఈ అవార్గును కైవసం చేసుకోగలిగామని ఆయన అన్నారు. పాఠశాలను జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపిక చేసిన అధికారులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కృషి పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసి విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించవచ్చని బండారుగూడెం పాఠశాల రుజువు చేసిందని హెచ్ఎం తెలిపారు.

# వాటర్ స్పోర్ట్స్ అకాడమీకి ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేయండి

## -ఐటిడిప పివో గౌతమ్ పోట్రూ

భద్రాచలం ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరం గాను 5వ తరగతి చదువుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 20 మంది బాలురు, 20 మంది బాలికలకు హైదరాబాదులోని బోయినపల్లి నందు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ స్థాపించడం జరిగింది. ఈ అకాడమీలో ఎంపిక చేయడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ప్రతిబ కలిగిన విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా ఎంపిక చేయాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిలాలోని మండల స్థాయి ఎంపికలు, సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి మూడో తేదీ వరకు, మండల పరిధిలో జరపాలని, ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను జిల్లా స్థాయి ప్రవేశాలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ జిల్లా స్థాయిలో ఎంపికలు మోడల్స్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు, సెప్టెంబర్ 8,9 తేదీలలో జరుగునని, జిల్లా స్థాయి ఎంపికలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు తుది ఎంపిక జింఖానా మైదానం, సికింద్రాబాద్ నందు సెప్టెంబర్ 19 నాడు జరుగుతుందని ఆయన తెలుపుతూ ఎంపికలకు జిల్లా తరుపున పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున మండల స్థాయి ఇన్చార్జిలు గిరిజన సంక్షేమ శాఖ ఇట్టి విషయాన్ని గమనించి మండల స్థాయి నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను జిల్లా స్థాయి ఎన్నికలకు హాజరగున్నట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాల కొరకు రమాదేవి ఉపసంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం మరియు డాక్టర్ ఎం.వీరనాయక్ స్పోర్ట్స్ ఆఫీసర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ భద్రాచలం చరవాణీ నెంబర్ 8978477345-9440154345 లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

# సీనియర్ సిటిజన్స్ హక్కులకు ప్రత్యేక చట్టాలు

## న్యాయ చైతన్య సదస్సులో జడ్జీ ధీరజ్‌కుమార్

మధిర,ఆగస్టు 21, ప్రభాతవార్త :



ప్రపంచ సీనియర్ సిటిజన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెన్షనర్స్ కమ్యూనిటీ హాల్‌లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మధిర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జీ డి ధీరజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్‌నస యొక్క హక్కుల కోసం ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని, పిల్లలు వారి పట్ల వివక్ష చూపినప్పుడు, బాధ్యతారహితంగా వ్యవహరించినప్పుడు వాళ్ళ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని, మీరు ఏ విధమైనటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో వాటిని ప్రతి శనివారం లోక్ అదాలత్ సందర్భంగా సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చినట్లయితే ప్రతివాదులని పిలిపించి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని, సీనియర్ సిటిజన్స్ వారి యొక్క హక్కులను తెలుసుకొని, సాధన కోసం కృషి చేసినట్లయితే కచ్చితంగా మీకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజ్ యాక్ట్ గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం అద్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చెన్నంశెట్టి సత్యనారాయణ, వెంకన్న, లీగల్ సెల్ కార్యదర్శి సూర్యనారాయణతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# బృహత్‌పల్లెప్రకృతి వనంలో మొక్కలు నాటిన జిల్లా అడిషనల్ కలెక్టర్

రఘునాథపాలెం ఆగస్టు 21 ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య దినోత్సవం వజ్రోత్సవాలలో భాగంగా మంచుకొండ గ్రామపంచాయతీలోని బృహత్ పల్లెప్రకృతి వనంలో ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీస్) స్నేహలత, డి.ఆర్.డి.ఒ. డి.ఆర్.డి.ఏ విద్యాచందనలు మొక్కలు నాటారు. మంచుకొండ గ్రామ సర్పంచ్ విజయదీపక్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపివో పద్మయ్య నాయుడు, ఈసీ దీపక్, ఫీల్డ్ అసిస్టెంట్, పాలకవర్గ సభ్యులు, అటవీశాఖ అధికారులు, సెక్రటరీ మధు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కార్పోరేట్ జీఎంకు సన్మానం

కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

సింగరేణి కార్పోరేట్‌లో జీఎం ఎస్టేట్స్‌గా పనిచేస్తూ బదిలీపై మణుగూరు ఏరియా జీఎంగా వెళ్తున్న వెంకటేశ్వర్‌రెడ్డిని టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. జ్ఞాపికలను అందించారు. వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జేబీ మోహన్, లక్ష్మణరెడ్డి, వలస కుమార్, జాన్సన్ సుధాకర్, కిరణ్, నాగరాజు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

